


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 9-10-2026 | సంపుటి - 31 | సంచిక - 137 | రూ : 4 | పేజీలు: 8

హుస్సేన్ సాగర్‌లో ఎగిరి...
ప్రకాశం బ్యారేజీలో దిగొచ్చు!



- జల విమానయానానికి ప్రతిపాదనలు
- సీప్లేన్ సర్వీసులు నడిపేందుకు ఏపఐ క్షేత్రస్థాయి పరిశీలన
- పర్యాటకానికి కొత్త ఊపు!

హైదరాబాద్: హుస్సేన్‌సాగర్ నీళ్లపై సీప్లేన్‌లో ఎగిరి.. ప్రకాశం బ్యారేజీలో దిగితే.. ఆ అనుభూతి వేరే లెవెల్! ఇది సాకారమయ్యేందుకు 'బాటలు' పడుతున్నాయి. హైదరాబాద్ నుంచి విజయవాడకు ఇంతవరకు రోడ్డు, రైలు, విమాన మార్గాలు ఉండగా ఇక జలవిమానయానం కూడా అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. హుస్సేన్‌సాగర్ నుంచి ఏపీలో కృష్ణమ్మ ఒడిలోని ప్రకాశం బ్యారేజీ మధ్య సీప్లేన్ సర్వీసుల ప్రతిపాదనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కసరత్తు కీలక దశకు చేరింది. ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాలిస్తే పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించడంతోపాటు తరువాయి 2లో



మోదీ.. సింహాసనం ఖాళీ చేయండి

- లేదంటే ప్రజలే చేయిస్తారు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక

దిల్లీ : సర్ పేరుతో పేదల ఓట్లను తొలగించడానికి కుట్రలు చేసిన ప్రధానమంత్రి మోదీ తన సింహాసనాన్ని ఖాళీ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలే ఖాళీచేయిస్తారని హెచ్చరించారు. రాహుల్‌గాంధీ గురువారం రాజ్‌ఘాట్‌లో నిర్వహించిన నిరసన దీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ల తీరుపై మండిపడ్డారు. ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును వీరిద్దరూ అన్యాయంగా తొలగిస్తున్నారని ధ్వజమెత్తారు. ''కులం, మతం, ప్రాంతం, భాష పేరుమీద ప్రజలను విభజించి నరేంద్రమోదీ ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నిస్తున్నారు. తమకు అనుకూలంగా ఉన్నవారి ఓట్లను ఉంచి వ్యతిరేకులవి తొలగిస్తున్నారు. ఈ ప్రజా విభజన దేశానికి ప్రమాదకరం. దేశంలో జనాభా పెరిగిపోతున్నా ఓట్లు ఎలా తగ్గిపోయాయో మోదీ తరువాయి 2లో

క్యాన్సర్ రోగులకు ఊరట..
70 శాతం తగ్గనున్న మందుల ధరలు

- క్యాన్సర్ మందులపై ట్రేడ్ మార్జిన్ 30 శాతానికి పరిమితం
- కొన్ని మందుల ధరలు 70 శాతం వరకు తగ్గే అవకాశం
- రోగులకు ఏటా రూ.2,500 కోట్ల వరకు ఆదా అంచనా
- బ్రాండెడ్, జనరిక్ మందులకూ వర్తింపు
- రూ.2,700 మందుకు రూ.27 వేల ఎంఆర్‌పీపై ఇటీవల సుప్రీంకోర్టు ఆందోళన



క్యాన్సర్ చికిత్స తీసుకుంటున్న వారి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ధరల నియంత్రణ పరిధిలో లేని అన్ని క్యాన్సర్ మందులపై ట్రేడ్ మార్జిన్‌ను 30 శాతానికి పరిమితం చేసింది. ఈ నిర్ణయంతో కొన్ని మందుల గరిష్ఠ చిల్లర ధరలు (ఎంఆర్‌పీ) 70 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. దీనివల్ల రోగులకు ఏటా సుమారు రూ.2,500 కోట్ల వరకు ఆదా అవుతుందని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ నిర్ణయం బ్రాండెడ్, జనరిక్ మందులతో పాటు దేశీయ, తరువాయి 2లో



సుపరిపాలనకు
మొబైలే కీలకం: మోదీ

- దేశంలోని ప్రతీ జిల్లాకు 5జీ సేవలు విస్తరించాయన్న మోదీ
- మొబైల్ ఇంటర్నెట్ వేగం 2022తో పోలిస్తే 10 రెట్లు పెరిగిందని వెల్లడి
- డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతిక అంతరాలను తగ్గించామన్న ప్రధాని
- కోవిడ్ సమయంలో డిజిటల్ వ్యవస్థ దేశాన్ని నడిపించిందని వ్యాఖ్య

భారత టెలికాం రంగం కేవలం నెట్ వర్క్‌లు, స్పెక్ట్రమ్, ఇంటర్నెట్ వేగానికే పరిమితం కాలేదని, సుపరిపాలన, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించ తరువాయి 2లో

హెచ్-1బీ వీసా మోసాలు
ఐటీ కంపెనీలపై జేడీ వాన్స్ ఆగ్రహం

- హెచ్-1బీ వీసాలు దుర్వినియోగం చేస్తున్నారంటూ వాన్స్ తీవ్ర ఆరోపణలు
- ఇన్ఫోసిస్, టీసీఎస్ సహా ఆరు కంపెనీలపై నిషేధం విధించిన ట్రంప్ సర్కార్
- విదేశీ వర్కర్లకు తక్కువ జీతాలిచ్చి మోసం చేస్తున్నారని వాన్స్ విమర్శ
- అమెరికన్లతో పోలిస్తే 48,000 డాలర్ల వరకు తక్కువ వేతనాలు ఇస్తున్నారని ఆరోపణ 2లో




నోబెల్ విజేత..
భారత్‌తో భావోద్వేగ బంధం!

- 2026 సాహిత్య నోబెల్ పురస్కారం కెనడా రచయిత్రి అన్నే కార్సన్‌కు
- తప్పిపోయిన సోదరుడిపై ఆమె రాసిన 'నాక్స్' రచనకు ప్రత్యేక గుర్తింపు
- ఆమె సృజనాత్మక శైలిని, ధైర్యాన్ని కొనియాడిన నోబెల్ కమిటీ



2లో

ఉక్రెయిన్‌పై రష్యా రాకెట్ దాడి..
బస్టాప్‌లో 33 మంది మృతి



- ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి
- తూర్పు ఉక్రెయిన్‌లోని క్రమటోస్క్ బస్టాప్‌పై బాంబుల వర్షం
- ఘటనలో 33 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన వైనం
- ఈ ఏడాదిలో ఇదే అతి పెద్ద సింగిల్ అటాక్
- ప్రతీకారం తీర్చుకుంటామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరిక

ఉక్రెయిన్‌పై రష్యా మరోమారు క్షిపణి దాడులతో విరుచుకుపడింది. తూర్పు ఉక్రెయిన్‌లోని క్రమటోస్క్ పట్టణంలో రద్దీగా ఉన్న ఒక బస్టాప్‌పై జరిగిన రాకెట్ దాడిలో 33 మంది సామాన్య పౌరులు ప్రాణాలు తరువాయి 2లో

వ్యాపారులకు ఊరట
జీఎస్టీలో అరెస్ట్ అధికారం రద్దు

- ఈసారి జీఎస్టీ రేట్లలో లేని మార్పులు
- పన్ను అధికారులకు ఉన్న అరెస్ట్ అధికారాన్ని రద్దు చేసిన కౌన్సిల్
- వ్యాపారులపై ప్రాసిక్యూషన్ పరిమితి రూ. 5 కోట్లకు పెంపు
- ఇ-కామర్స్ వ్యాపారులకు జరిమానా రూ. 10,000కి తగ్గింపు
- ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ సమస్యలపై అధ్యయనానికి



కమిటీ ఏర్పాటు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ముగిసింది. ఈ భేటీలో వ్యాపార వర్గాలకు ఊరటనిచ్చే పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పన్ను రేట్లలో ఎటువంటి మార్పులు చేయనప్పటికీ, అధికారుల అరెస్టు అధికారాలకు సంబంధించి కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. తరువాయి 2లో

మోదీ.. సింహాసనం ఖాళీ చేయండి

ఢిల్లీ : సర్ పేరుతో పేదల ఓట్లను తొలగించడానికి కుట్రలు చేసిన ప్రధానమంత్రి మోదీ తన సింహాసనాన్ని ఖాళీ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలే ఖాళీచేయిస్తారని హెచ్చరించారు.రాహుల్‌గాంధీ గురువారం రాజ్‌ఘాట్‌లో నిర్వహించిన నిరసన దీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ల తీరుపై మండిపడ్డారు.ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును వీరిద్దరూ అన్యాయంగా తొలగిస్తున్నారని ధ్వజమెత్తారు. ''కులం, మతం, ప్రాంతం, భాష పేరుమీద ప్రజలను విభజించి నరేంద్రమోదీ ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నిస్తున్నారు. తమకు అనుకూలంగా ఉన్నవారి ఓట్లను ఉంచి వ్యతిరేకులవి తొలగిస్తున్నారు. ఈ ప్రజా విభజన దేశానికి ప్రమాదకరం. దేశంలో జనాభా పెరిగిపోతున్నా ఓట్లు ఎలా తగ్గిపోయాయో మోదీ ప్రజలకు సమాధానం చెప్పాలి. 2014లో 81 కోట్లు, 2019లో 91 కోట్లు, 2024లో 97 కోట్లమంది ఓటర్లున్నారు. ఇప్పుడు 13 కోట్ల మందిని తొలగించారు. జనాభా 140 కోట్లకు పైగా పెరిగినప్పుడు ఓట్లు ఎలా తగ్గాయో చెప్పాలి. ఈ వింతపోకడకు నిరసనగానే ప్రజలు రోడ్లమీదికొచ్చి పోరాడుతున్నారు. ఇది కాంగ్రెస్‌దో, ఇండియా కూటమిదో కాదు. పేదలు చేస్తున్నప్రజా యుద్ధం.అందువల్ల ప్రధాని మోదీ స్పందించి వెంటనే జ్ఞానేశ్‌కుమార్‌ను బర్తరఫ్‌చేయాలి. లేదంటే మోదీయే కుర్చీ దిగిపోవాల్సివస్తుంది. గతంలోసింహాసనం ఖాళీ చేయాలనే నినాదంతో జయప్రకాశ్ నారాయణ్ సంపూర్ణ క్రాంతి ఉద్యమం చేపట్టారు. ఇప్పుడు కూడా మేం మోదీని సింహాసనం ఖాళీచేయమని చెబుతున్నాం'' అని రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలున్నారు.

హుస్సేన్ సాగర్‌లో ఎగిరి..
ప్రకాశం బ్యారేజీలో దిగొచ్చు!

హైదరాబాద్: హుస్సేన్ సాగర్ నీళ్లపై సీప్లేన్‌లో ఎగిరి.. ప్రకాశం బ్యారేజీలో దిగితే.. ఆ అనుభూతి వేరే లెవెల్! ఇది సాకారమయ్యేందుకు 'బాటలు' పడుతున్నాయి. హైదరాబాద్ నుంచి విజయవాడకు ఇంతవరకు రోడ్డు, రైలు, విమాన మార్గాలు ఉండగా ఇక జలవిమానయానం కూడా అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. హుస్సేన్‌సాగర్ నుంచి ఏపీలో కృష్ణమ్మ ఒడిలోని ప్రకాశం బ్యారేజీ మధ్య సీప్లేన్ సర్వీసుల ప్రతిపాదనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కసరత్తు కీలక దశకు చేరింది. ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాలిస్తే పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించడంతోపాటు రెండు రాష్ట్రాల మధ్య పర్యాటక అనుసంధానానికి దోహదపడుతుంది. జెట్టి, టెర్మినల్, పాత్ ఏర్పాటుపై అధ్యయనం.. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకపాలసీనిరూపొందించిపెట్టుబడుల్ని ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జులైలో దిల్లీ పర్యటనసందర్భంగాపౌరవిమానయానశాఖ మంత్రితో జరిగిన సమావేశంలో హుస్సేన్‌సాగర్‌ప్రకాశం బ్యారేజీ మధ్య సీప్లేన్ సేవల నిర్వహణపై చర్చించారు. ఈ నేపథ్యంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు తదుపరి చర్యలు చేపట్టారు. ఇందులోభాగంగా భారత విమానాశ్రయాల సంస్థ (ఏఏఐ)కి చెందిన ప్రత్యేక బృందం కొన్నాళ్ల క్రితం హుస్సేన్‌సాగర్‌ను సందర్శించింది. రాష్ట్ర పర్యాటకశాఖ, హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీఏ)కు చెందిన ప్రతినిధులు.. బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హుస్సేన్‌సాగర్‌లో సీప్లేన్ దిగేందుకు, పైకి ఎగిరేందుకు అనువైన ప్రాంతం ఎలా ఉంది.. విమానం నీటిపై ప్రయాణించే మార్గానికి (ట్యాక్సీ పాత్‌కు) అవకాశం ఎంత ఉంది..ప్రయాణికుల కోసం జెట్టి, టెర్మినల్ సదుపాయాలు ఎక్కడ ఏర్పాటు చేయొచ్చు..వంటి అంశాలను ఏఏఐ బృందం పరిశీలించింది.

త్వరలో కేంద్రానికి సమగ్ర నివేదిక..

వివిధ అంశాలను పరిశీలించిన ఏఏఐ బృందం త్వరలోకేంద్రానికి సమగ్ర నివేదికను సమర్పించనున్నట్లు సమాచారం. ఆ నివేదిక ఆధారంగా తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. సీప్లేన్ సేవలు వాస్తవరూపం దాలిస్తే కేవలం రవాణా రంగానికే కాకుండా పర్యాటక రంగానికీ ప్రయోజనాలు ఉంటాయి.

సుపరిపాలనకు మొబైలే కీలకం: మోదీ

భారతటెలికాంరంగంకేవలంనెట్‌వర్క్‌లు, స్పెక్ట్రమ్, ఇంటర్నెట్ వేగానికే పరిమితం కాలేదని, సుపరిపాలన, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో మొబైల్ కనెక్టివిటీ ఒక కీలక శక్తిగా ఆవిర్భవించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నేడు ఢిల్లీలో ప్రారంభమైన 10వ 'ఇండియా మొబైల్ కాంగ్రెస్' (ఐఎంసీ) 2026 సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత దశాబ్ద కాలంలో మొబైల్ ఫోన్లు సాధారణ కమ్యూనికేషన్ పరికరాల స్థాయి నుంచి సుపరిపాలనను అందించే ముఖ్యమైన సాధనాలుగా రూపాంతరం చెందాయని అన్నారు. 'మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు ఒక సాధనంగా మారింది' అని ఆయన పేర్కొన్నారు. భారత టెలికాం ప్రస్థానంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ప్రధాని గుర్తుచేశారు. "2022లో ఇదే వేదికపై దేశంలో 5జీ సేవలను ప్రారంభించాం. 2023 నాటికి 5జీని దేశవ్యాప్తంగా విస్తరింపజేయడంలో ముందడుగు వేశాం. ఈ రోజు దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ చేరింది. ప్రస్తుతం దేశంలో 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం 10 రెట్లు పెరిగింది" అని ప్రధాని వివరించారు. ఒక దశాబ్దం క్రితం దేశంలో 'డిజిటల్ విభజన' ఒక పెద్ద సవాలుగా ఉండేదని, కొత్త సాంకేతికత కొందరికే దక్కేదని మోదీ గుర్తుచేశారు. ఈ సమస్యను అధిగమించేందుకే 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించామని, మొబైల్ ఫోన్‌ను కేంద్రంగా చేసుకుని డిజిటల్ సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చామని వివరించారు. భారతీయులకు టెలికాం అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదని, అంతకు మించి అని ఆయన అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో భారత డిజిటల్ వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు.ప్రపంచంలోనిఅనేకప్రాంతాల్లో కార్యకలాపాలు స్తంభించిపోయినప్పుడుకూడా, మన దేశంలో కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు డిజిటల్ మౌలిక సదుపాయాల వల్లే నిరంతరాయంగా పనిచేయగలిగాయని గుర్తుచేశారు. ఈ ఏడాది ఐఎంసీ థీమ్ 'సరిహద్దులు లేని విస్తరణ' (Scale Without Boundaries) అని, ఇది భారత టెలికాం, డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. అక్టోబర్ 7 నుంచి 10 వరకు జరగనున్న ఈ సదస్సును టెలికమ్యూనికేషన్స్ విభాగం, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన దేశ, విదేశీ టెలికాం ఆపరేటర్లు, పరిశ్రమల అధిపతులు, నిపుణులు, స్టార్టప్ ప్రతినిధులకు ప్రధాని స్వాగతం పలికారు.

ఉక్రెయిన్‌పై రష్యా రాకెట్ దాడి..
బస్టాప్‌లో 33 మంది పౌరుల మృతి

ఉక్రెయిన్‌పై రష్యా మరోమారు క్షిపణి దాడులతో విరుచుకుపడింది. తూర్పు ఉక్రెయిన్‌లోని క్రమటోర్స్క్ పట్టణంలో రద్దీగా ఉన్న ఒక బస్టాప్‌పై జరిగిన రాకెట్ దాడిలో 33 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడగా, ఈ ఘోర దుర్ఘటనతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది. ఈ దాడి ధాటికి బస్టాప్ పరిసరాలన్నీ రక్తసిక్తమయ్యాయి. మృతదేహాలు, శిథిలాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించాయి. ఈ ఏడాదిలో రష్యా జరిపిన దాడుల్లో పౌరులు ఇంత పెద్ద సంఖ్యలో మరణించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ దాడిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ తీవ్రంగా స్పందించారు. రష్యా ఉద్దేశపూర్వకంగానే పౌరులను లక్ష్యంగా చేసుకుని ఈ ఘాతుకానికి పాల్పడిందని ఆయన ఆరోపించారు. "ఇది ముమ్మాటికీ ఉగ్రవాద చర్య. దీనికి తగిన ప్రతీకారం తీర్చుకుంటాం" అని ఆయన హెచ్చరించారు. అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటున్న రష్యాపై అంతర్జాతీయ సమాజం ఒత్తిడి పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఘటనతో ఇరు దేశాల మధ్య యుద్ధ ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి.

క్యాన్సర్ రోగులకు ఊరట.. 70 శాతం తగ్గనున్న మందుల ధరలు

క్యాన్సర్ చికిత్స తీసుకుంటున్న వారి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ధరల నియంత్రణ పరిధిలో లేని అన్ని క్యాన్సర్ మందులపై ట్రేడ్ మార్జిన్‌ను 30 శాతానికి పరిమితం చేసింది. ఈ నిర్ణయంతో కొన్ని మందుల గరిష్ఠ చిల్లర ధరలు (ఎంఆర్‌పీ) 70 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. దీనివల్ల రోగులకు ఏటా సుమారు రూ.2,500 కోట్ల వరకు ఆదా అవుతుందని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ నిర్ణయం బ్రాండెడ్, జనరిక్ మందులతో పాటు దేశీయ, దిగుమతి మందులకూ వర్తిస్తుంది. పేటెంట్ ఉన్నవి, లేనివి కూడా ఇందులోకి వస్తాయి. మందుల సరఫరా వ్యవస్థలో అధిక లాభాలను నియంత్రించడంతో పాటు క్యాన్సర్ చికిత్సను మరింత అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్రం ఈ చర్య చేపట్టింది.

సుప్రీంకోర్టు ప్రశ్నల నేపథ్యంలో

క్యాన్సర్ మందుల ధరలపై సుప్రీంకోర్టు ఇటీవల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సెప్టెంబర్ 29న జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం కీలక ప్రశ్నలు వేసింది. ఓ క్యాన్సర్ మందును రిటైలర్లకు సుమారు రూ.2,700కు సరఫరా చేస్తుండగా.. దాని ఎంఆర్‌పీ రూ.27,000గా ఉన్న విషయాన్ని ప్రస్తావించింది.మందులపై ఒకే విధమైన మార్జిన్‌ను నిర్ణయించలేమా అని కేంద్రాన్ని కోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ పథకాల కింద చికిత్స పొందుతున్న వారికి ఆసుపత్రుల్లోని సొంత ఫార్మసీల నుంచే మందులు కొనాలని చెప్పడంపైనా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై అక్టోబర్ 12న మరోసారి విచారణ జరగనుంది.

2019లోనూ ఇదే విధానం

ట్రేడ్ మార్జిన్‌ను 30 శాతానికి పరిమితం చేయడం ఇదే తొలిసారి కాదు. 2019లో 42 నాన్ షెడ్యూల్డ్ క్యాన్సర్ మందులపై జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) 30 శాతం మార్జిన్‌ను అమలు చేసింది. దీంతో 526 బ్రాండ్ల ఎంఆర్‌పీలు సగటున 50 శాతం తగ్గాయని కేంద్రం తెలిపింది. అప్పట్లో రోగులకు ఏటా సుమారు రూ.984 కోట్ల మేర ఆదా అయినట్లు అంచనా. తాజా నిర్ణయంతో కొన్ని మందుల ధరలు 70 శాతం వరకు తగ్గొచ్చని కేంద్రం చెబుతోంది. 2026 మార్చి నాటికి 131 క్యాన్సర్ మందులకు ఎన్‌పీపీఏ ధర పరిమితులు అమల్లో ఉన్నాయి. జన ఔషధి వంటి పథకాలు, కస్టమ్స్ సుంకాల తగ్గింపుతోనూ క్యాన్సర్ చికిత్స ఖర్చును తగ్గించే చర్యలు కొనసాగుతున్నాయి.

వ్యాపారులకు ఊరట: జీఎస్టీలో అరెస్ట్ అధికారం రద్దు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ముగిసింది. ఈ భేటీలో వ్యాపార వర్గాలకు ఊరటనిచ్చే పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పన్ను రేట్లలో ఎటువంటి మార్పులు చేయనప్పటికీ, అధికారుల అరెస్టు అధికారాలకు సంబంధించి కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది.జీఎస్టీ రేట్లపై ఈ సమావేశంలో ఎటువంటి చర్చ జరగలేదని, వాటిని ఏడాదికి ఒకసారి మాత్రమే సమీక్షిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.ప్రధానంగా పరిపాలనాపరమైన అంశాలపైనే దృష్టి సారించినట్లు ఆమె వెల్లడించారు. అలాగే, వ్యాపారులపై ప్రాసిక్యూషన్ ప్రారంభించేందుకు ఉద్దేశించిన కనీసం పరిమితిని రూ. 1 కోటి నుంచి రూ. 5 కోట్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇది వ్యాపార వర్గాలకు పెద్ద ఊరటనిచ్చే పరిణామం. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ITC) క్లెయిమ్‌ల విషయంలోనూ కౌన్సిల్ సానుకూల నిర్ణయం తీసుకుంది. సప్లయర్‌కు పూర్తి మొత్తం చెల్లించి, సక్రమమైన ఇన్‌వాయిస్‌లు కలిగి ఉన్న కొనుగోలుదారుల ప్రయోజనాలను రక్షించే మార్గాలను అన్వేషించడానికి అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ మూడు నెలల్లోగా తన నివేదికను సమర్పించనుంది. ఇకామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వ్యాపారం సాగించే చిన్న వ్యాపారుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేశారు. అలాగే, వారిపై సాధారణ జరిమానాను రూ. 25,000 నుంచి రూ. 10,000కి తగ్గించారు. ఈ నిర్ణయాలు చిన్న వ్యాపారులకు ఎంతో మేలు చేకూరుస్తాయని భావిస్తున్నారు.

నోబెల్ విజేత.. భారత్‌తో భావోద్వేగ బంధం!

2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక నోబెల్ సాహిత్య పురస్కారం కెనడా రచయిత్రి అన్నే కార్సన్‌ను వరించింది. ఆమె సృజనాత్మక సాహిత్య ప్రతిభను గుర్తిస్తూ నోబెల్ కమిటీ ఈ గౌరవాన్ని ప్రకటించింది. ముఖ్యంగా, తన సోదరుడితో విడిపోయిన విషాద గాథను, ఆయన జ్ఞాపకాలను 'నాక్స్' పేరుతో ఆమె రాసిన పుస్తకం ప్రపంచవ్యాప్తంగా సాహితీ ప్రియులను కదిలించింది. ఈ రచనను నోబెల్ కమిటీ ప్రత్యేకంగా ప్రశంసించింది. ఆన్ కార్సన్ సోదరుడు మైఖేల్ కార్సన్, కెనడాలో ఓ డ్రగ్స్ కేసులో ఇరుక్కోవడంతో దేశం విడిచి పారిపోయారు. సుమారు 22 ఏళ్ల పాటు భారత్, యూరప్‌లలో తప్పుడు పాస్‌పోర్టులతో ప్రయాణిస్తూ గడిపారు. ఈ కాలంలో ఆయన కేవలం ఆరేడు సార్లు మాత్రమే కుటుంబానికి ఫోన్ చేశారు. చివరకు 2000 సంవత్సరంలో డెన్మార్క్‌లోని కోపెన్‌హాగన్‌లో మరణించారు. ఈ సుదీర్ఘ వియోగాన్ని, సోదరుడి జ్ఞాపకాలను ఆన్ కార్సన్ 'నాక్స్' పుస్తకంలో అద్భుతంగా ఆవిష్కరించారు. 'నాక్స్' అంటే రోమన్ పురాణాల్లో రాత్రి దేవత. తన సోదరుడి జీవితానికి సంబంధించిన జ్ఞాపకాలు, ఫొటోలు, పద్యాలు, పెయింటింగ్స్, ఆయన రాసిన ఓ ఉత్తరాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచారు. భారత్‌లోని కశ్మీర్ నుంచి రాసినట్టుగా భావిస్తున్న ఓ లేఖతో పాటు, డెన్మార్క్ స్టాంపులు, కశ్మీర్‌లోని హోటల్ స్టేషనరీ వంటివి ఈ పుస్తకంలో ఉన్నాయని న్యూయార్క్ రివ్యూ పేర్కొంది. 2000 సంవత్సరంలో, చనిపోవడానికి కొద్ది రోజుల ముందు మైఖేల్ తన సోదరి ఆన్‌కు ఫోన్ చేశారు.చిన్ననాటి ముద్దుపేరు 'పిన్‌హెడ్'తో పిలిచి, తనను కలవడానికి కోపెన్‌హాగన్‌కు రమ్మని కోరారు. అయితే, ఆమె ట్రిప్ ఖరారయ్యే వారం ముందే ఆయన మరణించినట్లు కబురు అందింది. "సోదరుడికి అంతం ఉండదు. నేను అతడిని వెతుకుతూనే ఉంటాను. అతడికి ముగింపు లేదు" అని ఆమె 'నాక్స్' పుస్తకంలో రాశారు.ఇది కేవలం దుఃఖానికి సంబంధించిన పుస్తకం కాదని, ఇతరులను, వారి చరిత్రను అర్థం చేసుకోవడం గురించినదని ఆమె ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. నేడు (అక్టోబర్ 8న) పురస్కారాన్నిప్రకటిస్తూ నోబెల్ కమిటీ 'నాక్స్'ను 'ఒక మరపురాని రచన'గా అభివర్ణించింది. "సమకాలీన సాహిత్యం కోసం ఆమె సృష్టించిన కొత్త రూపాలకు, ఆమె ధైర్యానికి, సృజనాత్మక నైలికి" ఈ పురస్కారం ఇస్తున్నట్లు కమిటీ పేర్కొంది. 1950లో టొరంటోలో జన్మించిన ఆన్ కార్సన్ (76), కెనడా, అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్‌గా పనిచేశారు. 'ఆటోబయోగ్రఫీ ఆఫ్ రెడ్', 'రెడ్ డాక్', 'ఇఫ్ నాట్, వింటర్' వంటి అనేక ప్రసిద్ధ రచనలు ఆమె చేశారు.

హెచ్-1బీ వీసా మోసాలు: ఐటీ కంపెనీలపై జేడీ వాన్స్ ఆగ్రహం

హెచ్ 1బీ వీసా ప్రోగ్రామ్ ను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలు ఐటీ కంపెనీలపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమెరికన్ కార్పొరేషన్లు, విదేశీ ఔట్‌సోర్సింగ్ సంస్థలు కలిసి విదేశీ ఉద్యోగులను దోపిడీ చేస్తున్నాయని, వారి ద్వారా అమెరికన్ల జీతాలను దెబ్బతీస్తూ, వారి ఉద్యోగాలను విదేశీయులతో భర్తీ చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఇది విస్తృత స్థాయిలో జరుగుతున్న ఇమ్మిగ్రేషన్ మోసమని ఆయన అభివర్ణించారు. హెచ్ 1బీ వీసా ప్రోగ్రామ్‌ను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు ట్రంప్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిబంధనలను కఠినతరం చేసి, అమెరికన్ వర్క్‌ఫోర్స్‌లో అందుబాటులో లేని అసాధారణ నైపుణ్యాలు ఉన్నవారినే విదేశాల నుంచి నియమించుకునేలా చూస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, వాన్స్ వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ ట్రంప్ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. భారత్‌కు చెందిన ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), విప్రో, హెచ్‌సీఎల్‌తో పాటు కాగ్నిజెంట్, క్యాప్‌జెమినీ వంటి ఆరు ప్రధాన ఔట్‌సోర్సింగ్ కంపెనీలను పర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ కార్యక్రమం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కంపెనీల నుంచి కొత్తగా వచ్చే పర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తులను స్వీకరించడం, పెండింగ్‌లో ఉన్నవాటిని ప్రాసెస్ చేయడం



నిలిపివేస్తున్నట్లు కార్మిక శాఖ కార్యదర్శి కీత్ సోండర్‌లింగ్ తెలిపారు.

*** విదేశీ ఉద్యోగులు బానిసలుగా మారుతున్నారు**

జేడీ వాన్స్ మాట్లాడుతూ, "అత్యంత ప్రతిభావంతులను, అమెరికాలో భర్తీ చేయలేని ఉద్యోగాల కోసం విదేశీయులను తీసుకురావడానికి హెచ్ 1బీ ప్రోగ్రామ్‌ను ఉద్దేశించారు. కానీ దురదృష్టవశాత్తు, కొన్ని దశాబ్దాలుగా ఈ కార్యక్రమం మోసపూరితంగా మారింది" అని ఆరోపించారు. ఔట్‌సోర్సింగ్ సంస్థలు, అమెరికన్ కంపెనీలు కలిసి అమెరికన్ల కంటే తక్కువ జీతాలకు విదేశీ ఉద్యోగులను నియమించుకోవడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వాన్స్ విమర్శించారు. "ఈ వీసా మోసంలో అమెరికన్ కార్పొరేషన్ల కన్నా ఈ విదేశీ సంస్థలదే ఎక్కువ బాధ్యత. హెచ్ 1బీ వీసాపై వచ్చిన ఉద్యోగులు, అదే స్థాయి అమెరికన్ ఉద్యోగుల కన్నా ఏటా సుమారు 20,000 డాలర్లు తక్కువ సంపాదిస్తున్నారు. అదే విదేశీ ఔట్‌సోర్సింగ్ సంస్థల ద్వారా వస్తే, ఆ వ్యత్యాసం 48,000 డాలర్లకు చేరుకుంటోంది" అని ఆయన వివరించారు. యజమానులు విదేశీ ఉద్యోగుల బలహీనతను ఆసరాగా చేసుకుంటున్నారని వాన్స్ అన్నారు. ఉద్యోగం కోల్పోతే అమెరికాలో ఉండే అవకాశం ప్రమాదంలో పడుతుందనే భయంతో ఉద్యోగులు యజమానుల చేతిలో కీలుబొమ్మలుగా మారుతున్నారని, వారిని "విదేశీ బానిసలు"గా వాడుకుంటూ లేబర్ ఖర్చులను తగ్గించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. మైక్రోసాఫ్ట్ సంస్థ 6,000 మంది అమెరికన్ ఉద్యోగులను తొలగించి, అదే సమయంలో 6,300 హెచ్ 1బీ వీసాలు, దాదాపు 3,000 గ్రీన్ కార్డుల ద్వారా లబ్ధి పొందిందని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. వీసా దరఖాస్తుల్లో కంపెనీలు తప్పుడు సమాచారం ఇస్తున్నాయని, సాధారణ ఉద్యోగాలకు కూడా అత్యంత ప్రత్యేక నైపుణ్యాలు అవసరమని చూపిస్తున్నాయని, ఇదే అసలైన మోసమని వాన్స్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో హెచ్ 1బీ దరఖాస్తుల ఫీజులను పెంచడాన్ని ఆయన సమర్థించారు.

గాంధీ ఆసుపత్రిలో అజ్ఞాత మహిళ మృతి

మేడ్చల్,(ప్రజాస్ఫూర్తి): మేడ్చల్ సీహెచ్సీ వద్ద సెప్టెంబర్ 18న అపస్మారక స్థితిలో లభ్యమైన సుమారు 55 ఏళ్ల అజ్ఞాత మహిళను 108 అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అక్టోబర్ 7న రాత్రి 7.19 గంటలకు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆకుపచ్చ చీర, జాకెట్ ధరించి ఉండగా, కుడి చేతిపై పుట్టుమచ్చ ఉన్నట్లు పేర్కొన్నారు. మృతురాలి వివరాలు తెలిసిన వారు మేడ్చల్ పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ఎస్ఐ సురేష్ దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ ప్రారంభం

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ప్రజాస్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లా ప్రజల సమస్యలను సులభంగా, వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు తమ ఫిర్యాదులు, వినతుల కోసం ప్రతిసారీ కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఇంటి వద్ద నుంచే తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా ఈ డిజిటల్ వేదికను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులను వాట్సాప్ నంబర్ 8317557897కు మెసేజ్ రూపంలో పంపవచ్చని తెలిపారు. ఫిర్యాదుతో పాటు సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, సమస్య ఉన్న ప్రదేశం, చిరునామా, అవసరమైన ఆధారాలు, ఫొటోలు పంపించాలని సూచించారు.ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును ప్రత్యేక బృందం నమోదు చేసి, వెంటనే సంబంధిత శాఖాధికారులకు పంపిస్తుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా ప్రజలు ఈ వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యాదులను మాత్రమే ఈ నంబర్‌కు పంపించాలని, అనవసరమైన లేదా తప్పుడు సందేశాలను పంపవద్దని సూచించారు.8317557897 నంబర్‌ను కేవలం వాట్సాప్ సేవల కోసం మాత్రమే వినియోగించాలని, ఈ నంబర్‌కు ఫోన్ కాల్స్ చేయరాదని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

చలో లోక్‌భవన్'కు తరలిన కాంగ్రెస్ , ఇండియా కూటమి నేతలు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి :ఓటర్ల సవరణ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ , ఇండియా కూటమి నేతలు చేపట్టిన 'చలో లోక్‌భవన్'కు భువనగిరి నుంచి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సేవ్ డెమోక్రసీ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన నిరసనలో లోక్‌భవన్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాలిగం విగ్నేష్, మాజీ కౌన్సిలర్ఈరా పాక నరసింహ, సుజాత అలీ కౌసర్, బట్టు ప్రేమ్ కుమార్,ఎన్ఎస్యుఐ నాయకులు సిరిపంగ చందు, దేవరకొండ నరసింహాచారి, రమేష్ నాయక్, మంజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

23వ వార్డులో బతుకమ్మ ఏర్పాట్లు చేయాలి

: కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను 23వ వార్డులో మహిళలు ఉత్సాహంగా నిర్వహించుకునేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ కోరారు. ఈ మేరకు పురపాలక సంఘం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ నెల 10న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే పండుగ సందర్భంగా వార్డులోని అరుంధతి యూత్ అసోసియేషన్ వద్ద, కామునికాంత, పోతలింగన్న బొడ్రాయి, మమ్మాయమ్మ గుడి, తోట నారాయణ ఇంటి వద్ద బతుకమ్మ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే బొల్లేపల్లి ఎల్లమ్మ ఇంటి నుంచి మెయిన్‌రోడ్డు బోరింగ్ చింతచెట్టు వరకు లైటింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్య కూడళ్లలో ప్రత్యేక లైటింగ్‌తోపాటు పారిశుధ్య చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో మైక్ సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ కోరారు. పండుగ రోజుల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకునేలా మున్సిపల్ యంత్రాంగం సహకరించాలని పూజిత జహంగీర్ కోరారు..

ఉరివేసుకొని యువకుడి బలవన్మరణం

వలిగొండ,ప్రజాస్ఫూర్తి:మద్యం కోసండబ్బులు ఇవ్వలేదన్న మనస్తాపంతో ఓ యువకుడు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డ సంఘటన వలిగొండ మండలం ఏదుల్లగూడెం గ్రామ శివారులో గురువారం ఉదయం చోటుచేసుకుంది. వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జంగిటి కర్ణాకర్ (25) నోములు రామచంద్రము కు చెందిన వ్యవసాయ భూమిలో వేపచెట్టుకు చున్నీతో ఉరివేసుకొని మృతిచెందాడు. కాగా మృతుని స్వస్థలం రాజాపేట మండలం బసంతాపురం,కర్ణాకర్ ఇంటర్ వరకు చదివి కూలీ పనులు చేసుకుంటూ జీవించేవాడని. కొంతకాలంగా మద్యానికి బానిసై తరచూ మద్యం సేవించేవాడని తండ్రి బిక్షపతి తెలిపారు. రెండు రోజుల క్రితం మద్యం కోసం డబ్బులు అడగగా తండ్రి మందలించడంతో తన సెల్‌ఫోన్‌ను విక్రయించి మద్యం సేవించినట్లు తెలిపారు. అనంతరం కొత్త ఫోన్ కొనుగోలుకు డబ్బులు అడగగా కుటుంబ సభ్యులు ఇవ్వలేమని నిరాకరించడంతోమనస్తాపానికి గురై ఈ ఘటనకు పాల్పడ్డాడు మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు

గురువుల గౌరవం విజిలెన్స్ కమిటీకి కొత్త శక్తి

*** డోర్నకల్ లో ఉపాధ్యాయుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం**



డోర్నకల్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ జిల్లా.డోర్నకల్ నియోజకవర్గం నుంచి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎంపికైన గుగులోత్ కిషన్ నాయక్, గొల్లపల్లి రజినీకాంత్ లకు ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంచార్జి విద్యాశాఖ అధికారి మందుల శ్రీరాములు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం సన్మాన గ్రహీతలు కిషన్ నాయక్,రజినీకాంత్ మాట్లాడుతూ,విజిలెన్స్ కమిటీ సభ్యులుగా తమకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా నిర్వహిస్తామని, ఎస్సీ, ఎస్టీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బహుజన మహిళా వేదిక రాష్ట్ర కన్వీనర్ విజయ్ కుమారి, టీఎస్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి ప్రభాకర్, కెజీబీవీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి మాలోతు మంజుల, టీజీవీఏ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్,జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాలోత్ భద్రు నాయక్, భాస్కర్ నాయక్, మద్దెల వీరస్వామి, ధరావత్ బద్రు నాయక్, జిల్లా కార్యదర్శి దాసరి మహేందర్, ఐక్యవేదిక జిల్లా నాయకులు ధరావత్ వీరన్న, బానోత్ హరి నాయక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ అసోసియేషన్ నాయకులు నాయిని కుమారస్వామి, తెలంగాణ గెజిటెడ్ ఫోరమ్ జిల్లా కార్యదర్శి డి.పి. గణేష్, ఆదివాసి సంస్కృతి కమిటీ రాష్ట్ర కార్యదర్శి వట్టం భాగ్యమ్మ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ల ప్రతినిధి భవాని, కొరవి మాజీ జెడ్పీటీసీ వీరభద్రం,కొరవి కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలేగాని శ్రీనివాస్,ఐక్యవేదిక నాయకులు ఇద్దయ్య,కోటయ్య, విజయ్ కుమార్, రమేష్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

దశల వారిగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

*** ఇండ్ల మంజూరు లో దళారులను ఆశ్రయించవద్దు**



ప్రజాస్ఫూర్తి, భైంసా: దశలవారీగా అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయిస్తానని, ఇండ్ల మంజూరు కాని వారు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సూచించారు. గురువారం భైంసా ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన 175 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు మండలంలో పెద్ద మొత్తంలో ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, రెండు సంవత్సరాల్లో అర్హులందరికీ ఇల్లు ఇస్తామని చెప్పారు. 10 సంవత్సరాల్లో పాలకుల నిర్లక్ష్యం వల్ల పేదవాళ్లకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు కాలేదన్నారు. తన హయంలో ఇందిరమ్మ ద్వారా పెద్ద మొత్తంలో ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎవరికి డబ్బులు ఇవ్వవద్దని, దళారులను ఆశ్రయించవద్దని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సూచించారు. పేదవాడికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇస్తే, కొందరు మాయ మాటలు చెప్పి వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడం సరికాదన్నారు. అర్హులందరికి ఇండ్లు ఇప్పిస్తానన్నారు.నియోజకవర్గానికి పెద్ద మొత్తంలో ఇండ్లు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఇంచార్జ్ మంత్రికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, పిఏసిఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు పండిత్ రావు పటేల్, ఆయా గ్రామాల సర్పంచ్ లు, నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై లాఠీ చార్జ్.. అమానుషం

: చౌటుప్పల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లపై లాఠీ చార్జ్ చేయడం అమానుషమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయే దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డిలు ఆరోపించారు.ఓటు చోరీ చేస్తున్న కేంద్రం,సీఈసీ తీరును రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఎఐసిసి పిలుపుమేరకు చౌటుప్పల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాజీవ్ స్మారక్ భవనం నుంచి జాతీయ రహదారి వెంట తంగడపల్లి రోడ్డు వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నేతల అరెస్టులు, లాఠీచార్జీలను నిరసిస్తూ ఆందోళనను వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు చోరీకి పాల్పడుతున్నారంటూ కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ)పై ఆరోపణలు చేస్తూ పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి నేతలు చేపడుతున్న నిరసనలకు మద్దతుగా ధర్నా నిర్వహించామన్నారు. నిరసన చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం, లాఠీ చార్జ్ చేయడం ఏమైనా చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్, వైస్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా కార్యదర్శి చింతల సాయిలు, మాజీ అధ్యక్షులు బక్క శ్రీనాథ్, సుర్వి నరసింహ గౌడ్, రిక్కల మహేందర్ రెడ్డి, పాక చిరంజీవి, బద్రి గాలయ్య,పస్తం గంగరాములు,మీసాల నరసింహ,పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి,గడ్డం సత్తయ్య, బొబ్బిళ్ళ రాజేందర్, దుబ్బాక ఆకాష్ రెడ్డి, బండమీది ఎల్లయ్య, కొరగోని లింగస్వామి, వీరముళ్ళ సత్తయ్య, బొడిగే బాలకృష్ణ, మాదాని గోపాల్, వర్కాల వెంకటేష్, వెంకట్ కుమార్, రవికాంత్ రెడ్డి, కరెంటోతు శంకర్ నాయక్, జక్కడి వెంకట్ రెడ్డి, చెక్క మల్లయ్య, మేకల దేవేందర్ రెడ్డి, లందగిరి యాదయ్య, బుడుగు వెంకటేశం, పోలోజు శ్రీనివాస్ చారి, నరసింహ, మాదాని ఎల్లప్ప, ఎండి ఎజాస్ పాషా, పాశం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

*** జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ :వచ్చే ఏడాది చివరి నాటికి నల్గొండ జిల్లాను క్షయవ్యాధి (టీబీ) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో జిల్లా క్షయ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో మరో 50 శాతం గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌సీసీ, మై భారత్ స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. టీబీ బ్యాక్టీరియా ద్వారా వ్యాపించే వ్యాధి అని, ప్రస్తుతం వ్యాధి నిర్ధారణ, చికిత్సకు అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నందున ముందస్తుగా గుర్తిస్తే టి బి పూర్తిగా నయం చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. టీబీ లక్షణాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడంతోపాటు,అనుమానితులకు సకాలంలో పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఒకప్పుడు టీ బి అంటే ప్రాణాంతకమైన వ్యాధి అని భయపడేవారని, ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ, మెడిసిన్స్ అందుబాటులోకి వచ్చినందున భయపడాల్సిన అవసరం లేదన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు 126 టిబి రహిత గ్రామాల సర్పంచులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాహుల్, టీబీ అధికారి రవిప్రసాద్, డిపిఓ తరుణ్ చక్రవర్తి, సర్పంచులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎంపీడీవోలు, ఎన్.సి.సి విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అరెస్ట్

*** రాజ్ భవన్ ముట్టడికి ప్రయత్నం**

ప్రజాస్ఫూర్తి , షాద్నగర్: ఓట్ల సవరణ ప్రక్రియలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించిన "సేవ్ డెమోక్రసీ-చలో లోక్‌భవన్" కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్, టీపీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఇందిరా గాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు నిర్వహించిన భారీ నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోక్‌భవన్ వద్ద నిరసన చేపట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వోటర్ చోర్ గద్దీ చోడో

మహబూబాబాద్ లో ముస్లింల ఆగ్రహ జ్వాల, ఈసీ జ్ఞానేష్ కుమార్ డౌన్ డౌన్



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి: ఓట్ల చోరీ,ఓటర్ లిస్టులో అక్రమాలకు నిరసనగా మహబూబాబాద్ లో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.తమ జహూరియా హక్ అయిన ఓటు హక్కును కాపాడాలని,చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా "వోటర్ చోర్ గద్దీ చోడో" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ లీడర్ మహమ్మద్ వాహెద్, అహ్మద్ ఖాన్,మహమ్మద్ ఫరీద్, మౌలానా సయీద్ అహ్మద్,మౌలానా ఆలంగీర్, షేక్ ఆసిఫ్ అలీ,ఫకీర్ మహమ్మద్ ఫజల్, యూసుఫ్,మహమ్మద్ అమీర్,జమీల్,ఎస్.కే.ఖలీల్, అమీర్,అంజద్ తదితరులు పాల్గొన్నారు.

పువ్వులను పూజించే పండుగ బతుకమ్మ

- ట్రినిటీ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు
- ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ ఉజ్జిని మంజుల



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పువ్వులను పూజించే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ అని ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ట్రినిటీ పాఠశాల కిడ్స్ జోన్‌లో చిన్నారి విద్యార్థులతో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు చిన్నారులతో బతుకమ్మ ఆట ఆడించారు. ఈ సందర్భంగా ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని, చెరువులను, మట్టిని ఆరాధించే ఒక గొప్ప సంస్కృతికి తార్కానమన్నారు. తంగేడు, గానుగు, బంతి, చామంతి వంటి తీరొక్క పూలతో గౌరమ్మను కొలుస్తూ, తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుక తెలంగాణ సాంస్కృతికి అద్దం పడుతుందన్నారు. మనలో ఐక్యతను, ఆనందాన్ని, తోబుట్టువుల అనుబంధాన్ని మరింత పెంచడం బతుకమ్మ పండుగలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునులు లోపకుమారి, పూజా రెడ్డి, కరుణ, స్వరూప, భార్గవి, మౌనిక, అరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

చలో లోక్‌భవన్'కు తరలిన కాంగ్రెస్ , ఇండియా కూటమి నేతలు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి :ఓటర్ల సవరణ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ , ఇండియా కూటమి నేతలు చేపట్టిన 'చలో లోక్‌భవన్'కు భువనగిరి నుంచి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సేవ్ డెమోక్రసీ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన నిరసనలో లోక్‌భవన్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాలిగం విగ్నేష్, మాజీ కౌన్సిలర్ఈరా పాక నరసింహ, సుజాత అలీ కౌసర్, బట్టు ప్రేమ్ కుమార్,ఎన్ఎస్యుఐ నాయకులు సిరిపంగ చందు, దేవరకొండ నరసింహాచారి, రమేష్ నాయక్, మంజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి కోసం తండ్రిని హతమార్చిన కుమారుడు

*** భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి..**

ప్రజా స్ఫూర్తి ,షాద్నగర్:ఆస్తి విషయంలో తండ్రితో తరచూ గొడవపడుతూ, భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి చేసిన కుమారుడు తండ్రిని బండరాయితో కొట్టి హతమార్చిన ఘటన ఫరూఖ్నగర్ మండలం దూసకల్ గ్రామంలో చోటుచేసుకుంది. షాద్నగర్ పట్టణ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. దూసకల్ గ్రామానికి చెందిన బాగం పోశయ్య (70) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఆయనకు భార్య అంజమ్మ (60), కుమారుడు బాగం నర్సింహులు (39) ఉన్నారు. ఈ నెల 8వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆస్తి విషయంలో తండ్రి పోశయ్యతో కుమారుడు



నర్సింహులు గొడవకు దిగినట్లు పోలీసులు తెలిపారు. తనకు ఉన్న రెండు ఎకరాల భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని నర్సింహులు తండ్రిపై ఒత్తిడి చేసినట్లు పేర్కొన్నారు. అందుకు తండ్రి నిరాకరించడంతో కోపోద్రిక్తుడైన



నర్సింహులు బండరాయితో తండ్రి తలపై కొట్టి తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు.తీవ్ర గాయాలపాలైన పోశయ్యను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సీఐ సీతారాం తెలిపారు. ఈ ఘటనపై మృతుడి భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు షాద్నగర్ పోలీస్స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం, నర్సింహులు గతంలోనూ తండ్రితో ఆస్తి విషయంలో గొడవపడేవాడని, తండ్రి వద్ద ఉన్న భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని తరచూ ఒత్తిడి చేసేవాడని తెలిపారు. ఈ క్రమంలోనే ఈ హత్య జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ సీతారాం తెలిపారు.

రాహుల్ పై గీత బీజేపీకి చేదు గీత



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:రాహుల్ గాంధీకి చిన్న గీత పడినా, బీజేపీ పునాదులు కదిలిపోతాయని మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ హెచ్చరించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మదర్ థెరిస్సా సెంటర్ లో "బ్లాక్ డే" సందర్భంగా, మహమ్మద్ ఖలీల్, ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది.ఇందులో ఆమె పాల్గొని మాట్లాడారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న నిరసనను అణచివేయాలని చూస్తే,అది ప్రజా ఉద్యమంగా మారుతుందని, రాహుల్ గాంధీని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితా అక్రమాలపై ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని, ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరారు.ప్రజల గొంతు నొక్కితే,మరింత బలంగా వినిపిస్తుందని కేంద్రానికి హెచ్చరిక జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ,జిల్లా, మండల నాయకులు, కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ,మైనార్టీ సెల్ అధ్యక్షులు, యూత్,మహిళా కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సర్పంచులు,ఉప సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా కళాశాల లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



ప్రజాస్ఫూర్తి ,ఖమ్మం జిల్లా : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్), ఖమ్మంలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోతు రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, మహిళా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ బతుకమ్మలతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.సిబ్బంది, విద్యార్థినుల సమష్టి భాగస్వామ్యంతో బతుకమ్మ సంబరాలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జానకి రామారావు, అధ్యాపకులు బొజ్జ రమాదేవి, శ్యామల దేవి, సావిత్రి, కవిత, రవిశంకర్, బొండ్యాలు, ప్రవీణ్, రమేష్, శ్రీనివాస్ రావ్, రామ కుమార్ స్వామి, రామారావు, వెంకన్న, గాయత్రి, సూర్యాలక్ష్మి, హేమలత, చరిత్ర, పేరెల్లి శ్రీను, జానకిరామ్, శోభారాణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ అయినా క్లోజ్ వాచ్ కాపీ కొడితే డిబార్



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి:టాస్ పది,ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ నెల 11 నుంచి 17 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు.ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పదో తరగతి, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు ఇంటర్ పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని,జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, ప్రశ్నాపత్రాల భద్రతకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు బస్సు, తాగునీరు,వైద్య సదుపాయాలు, నిరంతర విద్యుత్ ఉండేలా చూడాలని ఆదేశించారు. 23 నుంచి 30 వరకు ప్రాక్టికల్స్ ఉంటాయని తెలిపారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ డీఈవో మందుల శ్రీరాములు, పర్యవేక్షకులు రాజేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్ జిఎమ్ ప్యాబ్రిక్స్ షోరూం ప్రారంభం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సూర్యాపేట పట్టణంలోని చర్చి కాంపౌండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎస్ జిఎమ్ ప్యాబ్రిక్స్ షోరూమ్ ను మున్సిపల్ చైర్ పర్సన్ మెరిశెట్టి నివేదిత లక్షాది గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలు అమ్మి వినియోగదారుల మన్ననలను పొందాలని అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ షోరూమ్ నందు లినెన్, రేమండ్, రామరాజు కాటన్ ,ఇంకా పలు రకాల బ్రాండెడ్ వస్త్రాలు అమ్మబడుతాయని, దసరా వరకు ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్లు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలుముల సునీల్ రెడ్డి , నాగుల వాసు, తహెర్ మున్నీర్, మాజీ కౌన్సిలర్ మడిపల్లి విక్రం , రేణు బాబు ,రాచకొండ శ్రీనివాస్, గండూరి శంకర్, చిలుముల సైదిరెడ్డి, జూలకంటి నాగరాజు, నిర్వాహకులు గిరీష్, సురేష ,శ్రీనివాస్ ,సాయి సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

కార్మికుల హక్కులను తాకట్టు పెట్టిన గెలిచిన సంఘాలు

*** మంద నరసింహారావు**

ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం:సింగరేణిలో గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఏఐటీయుసీ, ఐఎన్టీయూసీ నాయకులు గెలిచిన దగ్గర నుండి కార్మికుల ప్రతి పనికి ఒక రేట్ ఫిక్స్ చేసి పైరవీలు చేస్తున్న సంఘాలపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు విరుచుకుపడ్డాడు. గురువారం పివికే మొదటి షిఫ్ట్ లో బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పిట్ మీటింగ్ లో నరసింహారావు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలైనటువంటి సొంత ఇంటి పథకాన్ని కమిటీల పేరుతో పక్కనపెట్టి అలాగే కారుణ్య నియమకాలను



సాధించామని చెప్పుకుంటూ గతంలో ఉన్న 70%, 80%, 90% కేవలం 10%, 12 శాతానికి పరిమితం చేసి, కాళ్లు విరిగినా, స్టంట్ లు పడ్డా,వివిధ రోగాలతో జబ్బునపడి సిక్ లో ఉన్న కంపెనీ సర్కులర్ ప్రకారం 16 జబ్బుల కింద అనిఫిడ్ చేయకుండా కార్మికులను మోసం చేస్తున్న యాజమాన్యాన్ని ప్రశ్నించ కుండా గెలిచిన రెండు సంఘాలు మేము ఘన విజయాలు సాధించామని చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు . ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు వై. వెంకటేశ్వరరావు, నిమ్మలగడ్డ లక్ష్మణరావు, గడల నరసింహారావు, కొత్తపల్లి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై దాడిని తిప్పికొడదాం

*** కూటమి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : సర్ ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని, ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ను భర్తరఫ్ చేయాలని, అక్రమంగా తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ,సిపిఎం,కాంగ్రెస్,న్యూడెమోక్రసీ, మాస్లైన్,జనసమితి పార్టీల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో జిల్లా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక ఓటు హక్కును కాలరాసే విధంగా సాగుతున్న సర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని , వివాదం సుప్రీం కోర్టు పరిధిలో ఉండగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం గర్హనీయమని,



తొలగించిన అర్హుల ఓట్లను వెంటనే చేర్చకపోతే రాజీలేని ఉద్యమాలు నిర్మిస్తామని శ్రమజీవుల, పీడిత ప్రజల కనీస రాజకీయ హక్కు అయిన ఓటును సర్ ప్రక్రియ ద్వారా కొల్లగొట్టే కుట్ర సాగుతోందని,పాలకవర్గాల అడుగులకు మడుగులొత్తుతూ పనిచేస్తున్న ఎన్నికల కమిషనర్ను పదవి నుంచి తొలగించడమే ప్రజాస్వామ్యానికి రక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు సాబీర్ పాషా , తోట దేవి ప్రసన్న , మచ్చ వెంకటేశ్వర్లు , మూడ్ గణేష్ , రంగారెడ్డి , నాగేశ్వరరావు , కవిత , దేవదానం , వివిధ పార్టీల నాయకులు ,స్థానిక ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు .

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యా అవకాశాలు కల్పించాలి

*** జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రుల సమావేశం మెదక్లోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్ లో నిర్వహించారు.ఈకార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అనేక రకాల సదుపాయాలను అందిస్తోందని తెలిపారు. ఏ ఎస్ ఐ ఎం సి ఓ క్యాంపుల ద్వారా అవసరమైన ఉపకరణాలను అందిస్తున్నామని, అలాగే ఎస్కార్ట్ అలవెన్స్, రీడర్ అలవెన్స్, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ వంటి సహాయాలను అందిస్తున్నామని చెప్పారు.మెదక్ జిల్లాలోని 21 భవిత కేంద్రాల్లో 194 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. సాధారణ పాఠశాలకు వెళ్లలేని పిల్లలకు భవిత కేంద్రాల్లో అవసరమైన విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నామని,



ఐ ఈ ఆర్ పి లు వారికి విద్యాబోధన చేస్తున్నారని పేర్కొన్నారు.భవిత కేంద్రానికి కూడా రాలేని పిల్లల కోసం హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ద్వారా లు వారి ఇళ్లకు వెళ్లి విద్యాబోధన చేస్తున్నారని తెలిపారు.ప్రస్తుతం 63 మంది పిల్లలకు ఈ విధంగా విద్య అందిస్తున్నట్లు చెప్పారు.ఈ నిధులతో జిల్లాలోని భవిత కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు.ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ఓర్పుతో వ్యవహరించడం, వారికి అవసరమైన సహకారం అందించడం, వారి ప్రతిభను గుర్తించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన బాధ్యతను వివరించడం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి ,రాజు, నవీన్,మురళీమోహన్, మెదక్ ఎంఈఓ శంకర్, జిల్లాలోని ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు,జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి


*** ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): 2030 నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. గురువారం ఐడీఓసీలో జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీబీ రహిత గ్రామ పంచాయతీల సన్మానం,జోష్ బృందాల ప్రారంభ కార్యక్రమంలో



ఆయన పాల్గొని మాట్లాడుతూ అధిక ముప్పు ఉన్న గ్రామాలను గుర్తించి మొబైల్ ఎక్స్రే వాహనాలతో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీబీ నిర్ధారణ అయిన వారికి నాలుగు నెలలపాటు ఉచితంగా వైద్యం, మందులు అందిస్తున్నామని చెప్పారు. బాధితులతో సన్నిహితంగా ఉండేవారికి వ్యాధి సోకకుండా మూడు నెలలపాటు ముందస్తు రక్షణ మందులు ఇస్తున్నట్లు వెల్లడించారు. చికిత్స పూర్తయ్యే వరకు బాధితులకు నెలకు రూ.1,000 చొప్పున పోషణ భత్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం టీబీ రహిత గ్రామాలుగా ఎంపికైన 12 గ్రామ పంచాయతీల సర్పంచులను శాలువాలు, ప్రశంసాపత్రాలతో సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్కుమార్, విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, వైద్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళేశ్వరం స్టేషన్లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): కాళేశ్వరం పోలీస్స్టేషన్ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రికార్డులను పరిశీలించిన ఆయన అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు.ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్లైన్లో వివరాల నమోదు, రికార్డుల అప్లోడ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు, గ్రామాల పరిస్థితి, శాంతిభద్రతలు, స్టేషన్ నిర్వహణపై వివరాలు సేకరించారు. పోలీస్స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని, బాధితులకు మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్షీట్లో ఉన్న వ్యక్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న పోలీస్స్టేషన్ కావడంతో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, ప్రజల భద్రతకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇచ్చి రైతులను ఆదుకోవాలి

*** సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరంరెడ్డి శంబి రెడ్డి**



గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు ఇచ్చి రైతులను పంట పొలాలను కాపాడుకోవాలని సర్వారం సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబి రెడ్డి అన్నారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రైతులకు సకాలంలో విద్యుత్ రాక పంట పొలాలు ఎండుతున్నాయని తక్షణమే రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చి పంట పొలాలను కాపాడుకోవాలని వ్యవసాయ పొలాలు పొట్ట దశలో ఉన్నాయని ఈ దశలో నీరు పంట పొలాలకు ఎక్కువ అవసరమని కరెంటు సక్రమంగా రాక పొట్ట దశలో పొలాలు వెండి పోయే పరిస్థితి వచ్చిందని తక్షణమే రైతులకు సకాలంలో కరెంట్ ఇచ్చి ఆదుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా:మెదక్ పట్టణంలోని బంగ్లా చెరువు వద్ద బతుకమ్మ పండుగను పురస్కరించుకుని చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. పండుగకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నవీన్, కోఆప్షన్ సభ్యులు తాహెర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాల పంపిణీ



గరిడేపల్లి,ప్రజాస్ఫూర్తి : పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని గరిడేపల్లి మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ చాంద్ మియా అన్నారు.రాష్ట్ర పౌరసరఫరాలు,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని కీతవారిగూడెం ఎస్సీ కాలనీలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి మంజూరైన 70 ఇళ్లలో భాగంగా మొదటి విడతగా 33 మందికి పట్టాలు అందజేసినట్లు తెలిపారు. మిగిలిన 37 మందికి త్వరలోనే పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిరంతరం కృషిచేస్తున్నారని ఆయన సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు .కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకమ్మ, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కీత సోమయ్య, ఉపసర్పంచి చిత్తలూరు వీరస్వామి, వార్డు సభ్యులు బండారు సైదులు, బండారు అంజయ్య, గుండు అజయ్, ఎస్కే సఫియా మీరా, గూడెపు వెంకటేశ్వర్లు, నాయకులు టి.కృష్ణమూర్తి, మేళ్లచెరువు రామ్మూర్తి, కీత రామనాథం, బొల్లెపల్లి సైదులు, ఎస్కే మీరా, బండారు హుస్సేన్, కాట్రేవుల వెంకటేశ్వర్లు, ఎస్కే కాశిం, ఎస్కే జానీ, కీత అంజయ్య,కడప అంజయ్య,నకిరకంటి నాగయ్య,బండారు చిన్నహుస్సేన్, బండారు నరసింహారావు, పిడమర్తి వెంకటనర్సయ్య, యూత్ నాయకులు గుండెపంగు నరేష్, కడప విక్కీ తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేల కోసం హత్య.. నిందితుడికి జీవిత ఖైదు



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి):రూ.50 వేల కోసం వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.4 వేల జరిమానా విధిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జే. జీవన్‌కుమార్ గురువారం తీర్పు వెలువరించారు. ఐదేళ్లపాటు విచారణ సాగిన ఈ కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడు పెరుగు రమేష్‌కు శిక్ష ఖరారు చేశారు. మొగుళ్లపల్లి మండలం పెద్దకోమటిపల్లి గ్రామానికి చెందిన పెరుగు రమేష్ (26)కు పర్లపెల్లి గ్రామానికి చెందిన అక్క పెల్లి మల్లయ్య పరిచయం. 2020 సెప్టెంబరు 4న ఇద్దరూ ఆకినపల్లి గ్రామంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకుకు వెళ్లారు. వ్యక్తిగత అవసరాల కోసం మల్లయ్య బ్యాంకు నుంచి రూ.50 వేలు డ్రా చేసుకున్నాడు. అనంతరం రమేష్‌కు చెందిన ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి బయలుదేరాడు.మరుసటి రోజు పర్లపెల్లి శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలోని బావిలో మల్లయ్య మృతదేహం కనిపించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మొగుళ్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణలో నేరం రుజువు కావడంతో నిందితుడు రమేష్‌కు జీవిత ఖైదుతోపాటు రూ.4 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

చావులోనూ బతుకును పంచుదాం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:అవయవ దానాలపై అపోహలు వీడాలని జిల్లా అవయవదాతల సంఘం అధ్యక్షుడు లయన్ పరకాల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.లయన్స్ క్లబ్ మాన్యత ఆధ్వర్యంలో అధ్యక్షురాలు వేలూరి శ్యామలాదేవి అధ్యక్షతన వేణుగోపాల స్వామి ఆలయంలో అవగాహన కార్యక్రమం జరిగింది.బ్రెయిన్ డెడ్ తో ఒకరు 8 మందికి ప్రాణదానం చేయవచ్చని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఆలయ వాచ్‌మెన్ జాటోత్ భద్రు తన శరీరాన్ని మెడికల్ కాలేజీకి దానం చేస్తూ అంగీకార పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బండి అరుణ,పరకాల కళావతి,రంగవజ్జుల సునీత,వడ్డేపల్లి సునీత,పరకాల లక్ష్మి, రూపిరెడ్డి శ్రీలత,కైరంకొండ విజయ,ఏ.స్వర్ణ,కైరంకొండ లలిత,జిల్లా వాణి, పరకాల శ్రీదేవి,కే. సజిత దేవి,పరకాల పద్మ,అలివేలు. తదితరులు పాల్గొన్నారు.

రాయికుంట ,కొత్తపేట గ్రామాలలో వైద్య శిబిరం



ప్రజాస్ఫూర్తి ,జన్నారం:జన్నారం మండలం లోని కొత్తపేట ,రాయికుంట గిరిజన గ్రామాలలో గురువారం రోజున పీఎం జన్ మాన్ సంచార వైద్య బృందం వైద్యులు డాక్టర్ ఆదిత్య బాబు ఆధ్వర్యంలో గిరిజనులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య బాబు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత వర్షాకాలంలో వచ్చే వ్యాధులు ,వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గిరిజనలో పోషకాహారం లోపం వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సంచార వైద్య బృందం ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఏఎన్ఎంలు ప్రియాంక ,సంధ్య పాల్గొన్నారు

భవిత కేంద్రం ప్రారంభం



*** జడ్పీహెచ్ఎస్ , కేజీబీవీ పాఠశాలలు ఎమ్మెల్యే పరిశీలన**

ప్రజాస్ఫూర్తి ,ఖైంసా:నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలో ముధోల్ నియోజక వర్గ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, విద్య, మౌలిక వసతులు, పేదల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తెలిపారు. కుబీర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, విద్యాసంస్థలను పరిశీలించడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు ఇంద్రమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.కుబీర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే సరస్వతి దేవి ఆశీస్సులు స్వీకరించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, పాఠశాల నిర్వహణ, మౌలిక వసతులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు సంప్రదాయబద్ధంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలను తిలకించి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేసి అభినందించారు. అదేవిధంగా కేజీబీవీ పాఠశాలతో పాటు హాస్టల్‌ను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న వసతులు,భోజనం, వసతి సౌకర్యాలు, విద్యాబోధన తదితర అంశాలపై ఆరా తీశారు. పాఠశాల కోసం నిర్మించనున్న తరగతి గదులు, భవన నిర్మాణ ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుబీర్‌లో నిర్మించనున్న వీఓ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు.కుబీర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన ఇంద్రమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు,ఉపాధ్యాయులు,కేజీబీవీసిబ్బంది, విద్యార్థులు, ఇంద్రమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఐఐటీ బాంబే ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ వర్క్ షాప్



ప్రజాస్ఫూర్తి , ఖమ్మంజిల్లా :విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌ల వైపు ప్రోత్సహించేందుకు శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ లో ఐఐటీ బాంబే ఆధ్వర్యంలో వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని తొలుత జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఐఐటి బాంబే ఆధ్వర్యంలో ఈ సెల్ స్థాపన కోసం దేశం లో పలు కళాశాలలో పాల్గొనగా దానిలో 15 కళాశాల లు ఎంపిక అవగా అందులో శ్రీ చైతన్య ఒకటిగా నిలవడం గర్వకారణమనిఅని , కళాశాలకు మెంటార్ గా ఐఐటీ బాంబే ఎలక్ట్రికల్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ధనలక్ష్మి గోపాల్ నియమితులయ్యారని అని, ఈ సెల్ ద్వారా విద్యార్థులు సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటికి సాంకేతిక పరిష్కారాలను రూపొందించే దిశగా ప్రోత్సాహం పొందుతారని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటీ బాంబే ప్రతినిధి షేక్ సాహిల్ జమీల్ మాట్లాడుతూ ఈ సెల్ ద్వారా విద్యార్థులకు స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ సెంటర్లు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, వారు స్వయంగా స్టార్టప్‌లను ప్రారంభించే స్థాయికి ఎదగడానికి అవసరమైన మార్గదర్శకత్వం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక , ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట చలపతి , ఎలక్ట్రికల్ విభాగం అధిపతి కృష్ణ ప్రసాద్, కళశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కిషోర్,ట్రైనింగ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,రీసెర్చ్ ఇన్నోవేషన్ హెడ్ డాక్టర్ మురళి మోహన్ మరియు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్నప్రేమ కరువైంది.. బాలానగర్‌లో నవజాత శిశువు రోడ్డుపాలు..!



కూకట్పల్లి,ప్రజాస్ఫూర్తి:కని పెంచాల్సిన పేగు బంధమే తెగిపోయిందో.. లేక వెంటాడిన కఠిన పరిస్థితులే లొంగదీసుకున్నాయో గానీ, అప్పుడే కన్నుతెరిచిన నవజాత మగ శిశువును రోడ్డుపై పడేసిన అమానుష ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది.

*** స్థానికుల అప్రమత్తత.. పునర్జన్మ పొందిన పసికందు**

బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బాలానగర్ వైన్స్ సమీపంలో ఓ కండువాలో చుట్టి ఉన్న పసికందు రోదిస్తూ ఆ దారిన వెళ్తున్న కొందరు స్థానిక యువకులకు కనిపించింది. నిశ్శబ్ద వాతావరణంలో చిన్నారి ఏడుపు విని దగ్గరకు వెళ్లిన ఆ యువకులు, దృశ్యాన్ని చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వేళపాళ లేని వేళ, ఏమాత్రం కాలయాపన చేయకుండా వెంటనే బాలానగర్ పోలీసులకు సమాచారం అందించారు.

*** సకాలంలో వైద్యం.. ప్రాణాపాయం తప్పిన చిన్నారి**

సమాచారం అందుకున్న వెంటనే బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, డీఐ సక్రమ్ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన అధికారులు, శిశువును తక్షణమే బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చిన్నారికి అత్యవసర చికిత్స అందించి, నిరంతర పరిశీలనలో ఉంచారు. సకాలంలో ఆసుపత్రికి తీసుకురావడంతో ప్రాణాపాయం తప్పిందని, ప్రస్తుతం పాప ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందో లేదో వైద్యులు పర్యవేక్షిస్తున్నారు.

*** రంగంలోకి పోలీసులు.. సీసీటీవీల పరిశీలన**

పోలీసుల సహకారంతో వైద్యులు శిశువుని అమీర్‌పేట్ లోని శిశు విహారకు తరలించారు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. బాలానగర్ ప్రధాన రహదారిలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. శిశువును వదిలివెళ్లిన కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నవారు ఎవరు, ఈ నిర్దయ చర్యకు వెనుక ఉన్న కారణాలేమిటనే కోణంలో విచారణ జరుపుతున్నారు. పసికందును రోడ్డుపాలు చేసిన బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ నరేష్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): ఎల్‌నినో ప్రభావంతో యాసంగిలో నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. వరికి బదులుగా జొన్న, మినుములు, పెసర్లు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గురువారం క్యాంపు కార్యాలయంలో యాసంగి పంటల సాగు ప్రణాళికపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్షించారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలని, భూములు బీడుగా ఉండకుండా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. గత రబీలోని లోటుపాట్లను అధిగమించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వేను వేగంగా పూర్తి చేయాలని, యూరియా పంపిణీ సమస్యలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, సాంకేతిక సలహాలు సకాలంలో అందేలా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.నానో యూరియా, నానో డీఏపీ వినియోగంపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. నానో ఎరువులతో రవాణా, నిల్వ, వినియోగం సులభమై రైతులకు ఖర్చు తగ్గే అవకాశం ఉందన్నారు. కోరమండల్ ప్రతినిధులు సైతం ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి బాబూరావు, ఉద్యానవన అధికారి తిరుపతి, ఏడీఏలు శ్రీపాల్, రమేష్, అగ్రోనమిస్ట్ వినోద్, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైక్ పై నాటు సారా దందా బట్టబయలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: బయ్యారం నుండి స్టేషన్ గుండ్రాతి మడుగు వెళ్లే రహదారిలో ఎక్సైజ్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ద్విచక్ర వాహనంపై అక్రమంగా నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అడ్డంగా దొరికిపోయాడు.లునావత్ శ్రీను అనే వ్యక్తి వద్ద నుండి 4 లీటర్ల నాటుసారాను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ రాంప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో నాటుసారా తయారీ,రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామని, అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టమని,కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీలలో ఎస్ఐ శ్రీనివాస్,కానిస్టేబుళ్లు రియాజ్,గోపి. పాల్గొన్నారు.

ఘనంగా గజ్జల యోగానంద జన్మదిన వేడుకలు



కూకట్పల్లి,ప్రజాస్ఫూర్తి: శేర్లింగంపల్లి బిజెపి సీనియర్ నాయకులు గజ్జల యోగానంద జన్మదిన వేడుకలు శుక్రవారం కొండాపూర్ లో రెడ్సన్ హోటల్లో ఎర్రదొడ్డి భాస్కర్ రెడ్డి రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు మధ్య జన్మదినకి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా యోగానంద మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు మధ్య చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నామాల శ్రీనివాస్ , శ్రీనివాసరెడ్డి,పలువురు సీనియర్ కార్యకర్తలు, అభిమానులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

గౌహతిలో ని శ్రీ కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో వెలసిన శ్రీ కామాఖ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలుచేశారు.అమ్మవారి ఆశీస్సులతో కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ప్రజాసేవలో చిరకాలం కొనసాగాలని పలువురు అభిమానులు,శ్రేయోభిలాషులుకోరారు.

బస్తీబాటలో విద్యుత్ భద్రతకు పెద్దపీట

తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మలకు చెక్
విద్యుత్ భద్రతపై అధికారుల ప్రత్యేక దృష్టి:ఏఈ వినోద్‌కుమార్



ప్రజాస్ఫూర్తి,షాద్‌నగర్: షాద్ నగర్ విద్యుత్ శాఖ చేపడుతున్న బస్తీబాట కార్యక్రమం ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తోంది. ప్రతి మంగళ, బుధవారాల్లో ప్రత్యేకంగా పరిశుభ్రత పనులు నిర్వహిస్తూ విద్యుత్ ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తిస్తున్నారు. ఇందులో భాగంగా షాద్ నగర్ పట్టణంలోని హాజీపల్లి రోడ్డులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మలను కత్తిరించి పరిసరాలను శుభ్రం చేశారు.విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగలడం వల్ల షార్ట్‌సర్క్యూట్‌లు, విద్యుత్ సరఫరా అంతరాయాలు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగానే కొమ్మలను తొలగించినట్లు ఏఈ వినోద్‌కుమార్ పేర్కొన్నారు.ప్రజలు విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బస్తీబాటలో భాగంగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట పరిశుభ్రత, భద్రత చర్యలు నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. విద్యుత్ శాఖ చేపడుతున్న ఈ చర్యలతో స్థానికులకు భద్రతతో పాటు పరిశుభ్రమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

ఆకలి తీర్చని చారు పేద విద్యార్థుల గోడు ఎవరికి పట్టదు

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:చిన్నగూడూర్ మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహం, కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాలను మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు.వసతి గృహాల్లో బెడ్స్ లేకపోవడం, బాత్రూంలు సరిగా లేకపోవడం, విద్యార్థులకు నీళ్ల చారు,పొడికారంతో బ్రేక్ ఫాస్ట్ పెడుతుండటాన్ని స్వయంగా చూసి ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసి, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అధికారులను కోరారు. నూతన భవనం పూర్తయినా ప్రారంభించకపోవడం,ఇంటర్మీడియట్ విద్య లేకపోవడంపై రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి నవీన్ నికోలస్ తో ఫోన్ లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని కోరారు.కనీస సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, వెంటనే మౌలిక వసతులు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.

రాహుల్,ప్రియాంక గాంధీల అక్రమ అరెస్టులకు నిరసనగా

చిగురుమామిడిలో కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా..



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో మహా ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్ నేతృత్వంలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అందే సురేష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్యయుతంగా ధర్నా చేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. బీజేపీ అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర వహిస్తున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, ఆయనను జైల్లో వేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్, డీసీసీ కార్యదర్శి సాంబారి బాబు, ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల అజయ్ కుమార్ గౌడ్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్, జగన్ గౌడ్ వీరితో పాటు సింగిల్ విండో డైరెక్టర్లు పోటు మల్లారెడ్డి, మర్రి శ్రీనివాస్,బొమ్మగాని పరశురాములు, చాడ మహిపాల్ రెడ్డి, జిల్లెల్ల భగవాన్ ప్రసాద్, కవ్వంపెల్లి సంజీవ్, బొమ్మాగని వెంకటేశ్వర్లు, బుర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే గ్రామ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మన్, పీచు మల్లారెడ్డి, ముఖ్య నాయకులు దోమ నరసింహారెడ్డి, దోమ తిరుపతి రెడ్డి, సిరవేని సంపత్, గుడిసె మల్లికార్జున్, చింతం సుధాకర్, ముద్రవెని కుమార్, బెజ్జంకి జాక్స్ కుమార్, నిలిగొండ కోటి, వార్డు సభ్యుడు కోతర్ల శివంజనేయులు,పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సి ఎం ఓ ఫిర్యాదుతో స్పందించిన అధికారులు

*** తప్పు జరిగితే ఉపేక్షించేది లేదన్న ఎంపీడీవో రామ్మోహన్ చారి**



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి: ముదిమాణిక్యం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ పచ్చిమట్ల మధుసూదన్ ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడ్డారని గ్రామానికి చెందిన గారబోయిన బాలమల్లు సి ఎం ఓ ఫిర్యాదు చేశారు. దీంతో చిగురుమామిడి ఎంపీడీవో రామ్మోహన్ చారి, మండల ఎం పీవో కిరణ్,ఏ పి ఓ రాజు, టీ ఏ, శ్రీనివాస్ లు,ముదిమాణిక్యం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బోయిని రమేష్,సమక్షంలో విచారణ జరిపారు. చిగురుమామిడి మండ లం ముదిమాణిక్యం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు చేసిన వారిని పంచాయతీ కార్యాలయానికి పిలిచి ఫీల్డ్‌అసిస్టెంట్ మధుసూదన్ ను విచారించారు.విచారణ అనంతరం ఎంపీడీఓ రామ్మోహన్ చారి,అధికారుల బృందం,వచ్చిన పిర్యాదు మీదా పూర్తి విచారణ చేయగా ఎలాంటి అవకతవకలు జరిగినట్టు,ఆధారాలు లేవు,అని వచ్చిన ఆరోపణలు నిజం లేదని వివరణ ఇచ్చారు.విచారణ తర్వాత ఫీల్డ్ అసిస్టెంట్ మధుసూదన్ మాట్లాడుతు, ప్రతి సంవత్సరం,అడిట్ (సామజిక తనిఖీ) లు 16నిర్వహించరు, ఇప్పటి ఎలాంటి ఆరోపణలు రాలేదని,తప్పు జరిగినచో, శాఖ పరమైన చర్యలకు, స్వచ్ఛేదంగ స్వీకరిస్తాను అన్నారు.ఉపాధి పట్ల విచారణ స్థలం లో ఉన్న కూలీలను సమస్యల పై అడుగా గా పూర్తి అవస్తవం అంటూ అధికారులకు వివరణ ఇచ్చారు. ఈ విచారణ లో గ్రామ సర్పంచ్ బోయిని రమేష్, ఉపాధి కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆలయాల సొమ్మును ప్రభుత్వ నిధులుగా ప్రచారం చేస్తున్న ప్రభుత్వం

*** ఆలయ నిధులపై బీజేపీ నేత రాం గోపాల్ రెడ్డి ఆరోపణ**



హుస్నాబాద్ ,ప్రజాస్ఫూర్తి:దేవాలయాల అభివృద్ధికి భక్తులు, దాతలు సమకూర్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా ప్రచారం చేసుకోవడం సరికాదని బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆరోపించారు. హుస్నాబాద్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ..కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయానికి రూ.3.80 కోట్లు, పొట్లపల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయానికి రూ.1.50 కోట్లు, హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ దేవస్థానానికి రూ.85 లక్షలు మంజూరు చేసినట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు.ఎండోమెంట్ శాఖ పరిధిలోని ఆయా దేవాలయాల బ్యాంకు ఖాతాల్లోని ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఆలయాలకు చెందినవేనని, వాటిలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన నిధులు లేవని ఆయన పేర్కొన్నారు. పరిపాలనా అనుమతులు ఇవ్వడాన్ని ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లుగా ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. భక్తులు, దాతల విరాళాలను వినియోగించుకునేందుకు అనుమతులు ఇచ్చి, వాటినే ప్రభుత్వ నిధులుగా పేర్కొంటున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని ఆలయాల నిధులపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆర్టీసీ ఎన్నికలలో కూటమికి పట్టం కట్టండి

*** ఏజె రమేష్. చింతలపూడి శ్రావణి.**

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం : ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎస్ డబ్ల్యూ ఎఫ్, టి యం యు, టి డబ్ల్యూ యు, ఐ ఎన్ టి యు సి కూటమినీ గెలిపించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, సిపిఎం కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, సీపీఎం సీఐటీయూ నాయకులు కొత్తగూడెం బస్ డిపో నందు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్య కూటమికే ఓట్లు వేస్తే ఆర్టీసీ సంస్థ కోసం కట్టుబడి పని చేస్తారని ,ఆర్టీసీ సంస్థ ప్రైవేటుపరం చేయాలని ప్రయత్నం చేస్తున్న పాలకవర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న సంఘాలను గెలిపించాలని వారు కోరారు. రాష్ట్రంలో బాణం గుర్తుకు , రీజియన్ లో నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లిక్కి బాలరాజు, భూక్య రమేష్, రమేష్, సాయి, బత్తుల నాగేశ్వరరావు, ఇస్నాపల్లి శామ్యూల్, అనిల్, రమేష్ ప్రమోద్ రామకృష్ణ షరీఫ్ , శివ , నసూర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మీడియా రంగానికి సాంకేతిక పరిజ్ఞానం అవసరం

-వాస్తవ, విశ్వసనీయ సమాచారమే జర్నలిస్టుల లక్ష్యం కావాలి

- తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి :ఆదిలాబాద్ జిల్లా :సమాజంలో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజలకు ఎప్పటికప్పుడు వాస్తవ, విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మీడియా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో జర్నలిస్టులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక టీటీడీసీ హాల్‌లో విలేకరులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వార్తల సేకరణ, వాస్తవ నిర్ధారణ, విశ్లేషణ, రచన, ప్రసారం వంటి ప్రతి దశలో జర్నలిస్టులు అప్రమత్తంగా వ్యవహరించాలని శ సూచించారు. సోషల్ మీడియా ద్వారా సమాచారం క్షణాల్లో విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ధ్రువీకరించని సమాచారాన్ని ప్రచారం చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు.వార్తను వేగంగా అందించడం కంటే,వాస్తవాలను నిర్ధారించి బాధ్యతాయుతంగా ప్రజలకు అందించడం ముఖ్యమని స్పష్టం చేశారు. తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలకు తావులేకుండా ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడమే పాత్రికేయుల ప్రధాన బాధ్యతగా ఉండాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా ప్రజల తరపున గొంతుకగా నిలుస్తోందని చైర్మన్ పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సేవల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో స్థానిక విలేకరుల పాత్ర అభినందనీయమన్నారు. వార్తలో వేగం కంటే వాస్తవికత, విశ్వసనీయత, బాధ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. మారుతున్న మీడియా అవసరాలకు అనుగుణంగా జర్నలిస్టులకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారానికి అకాడమీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని చైర్మెన్ తెలిపారు.రెండు రోజుల శిక్షణలో అనుభవజ్ఞులైన జర్నలిస్టులు,నిపుణులు వివిధ అంశాలపై అవగాహన కల్పించనున్నారని చెప్పారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని కొత్త విషయాలను నేర్చుకోవడంతో పాటు వృత్తి నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూ చిం చా రు .రెం డు రో జు ల శిక్ష ణ కార్యక్రమంలో వార్తా సేకరణలో నూతన పద్ధతులు, వార్తల వాస్తవ నిర్ధారణ, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా వినియోగం, పాత్రికేయ నైతిక విలువలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, జర్నలిజంలో ఎదురవుతున్న సవాళ్లు తదితర అంశాలపై నిపుణులు విలేకరులకు అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, ఆర్టీఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, డీపీఆర్వో విష్ణు వర్ధన్, మీడియా అసోసియేషన్ ప్రతినిధులు రాజేశ్వర్, దేవేందర్, బేత రమేష్, వినోద్, సురేష్, సుభాష్, కిరణ్ తదితరులతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కోతలతో రైతులకు తీవ్ర ఇబ్బందులు

*** రైతులకు సరిపడా కరెంట్ సరఫరా చేయాలి.**

*** బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి,అయిలేని మల్లికార్జున రెడ్డి.**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: రైతులు కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలను నమ్మి ఓట్లు వేస్తే నట్టేట్ట ముంచుతున్నారని బి ఆర్ యస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లికార్జునెడ్డి ఆరోపించారు. రైతులు అనేక పెట్టుబడులు పెట్టి వరి పంట వేస్తె కాంగ్రెస్ ప్రభుత్వం సరి పడా కరెంట్ అందించకపోతుందని దానివలన చేతికి వచ్చిన పంట నష్టపోవలిసి వస్తుందని కనీసం బావిలో ఉన్ననీళ్లు అన్నపొలానికి పెడదామంటే అ నీళ్ళు కూడా కరెంట్ రాక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 24 గంటల విధ్యుత్ అందిస్తాం అని హామీలు ఇచ్చి కనీసం అందులో సగం కరెంట్ ను సరఫరా చేయలేక పోతుందని రోజుకు ఏడు ఎనిమిది గంటలు ఇస్తే ఇచ్చిన కరెంట్ ను కూడా ట్రిప్ చేస్తే ఎలా పారుతుందని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం అర్థం చేసుకొని నాణ్యమైన 24 గంటల కరెంటును సరఫరా చేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం అవుతామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి ఆలుమల్ల నర్సింహా రెడ్డి, అయిలేని గాల్ రెడ్డి, బత్తుల కొమురయ్య, గవ్వ హనుమంత రెడ్డి, రాజీ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కోతుల సమూహం పై సమరం ప్రకటించిన సర్పంచ్

- నా కుటుంబ సమస్యగా భావించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

- గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్



కౌడిపల్లి, (ప్రజాస్ఫూర్తి):గత కొన్ని సంవత్సరాలుగా కౌడిపల్లిని పట్టిపీడిస్తున్న కోతుల సమూహం పై గ్రామ సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణా గౌడ్ సమరం ప్రకటించి వాటిని ప్రత్యేకంగా తయారు చేసిన బోనులో శిక్షణ పొందిన వ్యక్తుల ద్వారా బంధించి సమస్యను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తున్నారు. గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని మండల కార్యాలయాల సముదాల ప్రాంగణంలో, ఇన్స్పెక్షన్ బంగ్లా ప్రాంతంలో, ప్రాథమిక పాఠశాల ప్రాంగణం మూడు చోట్ల కోతులను పట్టే నైపుణ్యత కలిగిన వ్యక్తుల చేత ప్రత్యేకమైన బోనులను ఏర్పాటు చేయించారు. గత మూడు రోజుల నుండి పందల కోతులను బోనులలో బంధింప చేశారు. కౌడిపల్లి గ్రామ ప్రజలని భయభ్రాంతులకు గురిచేస్తున్న కోతుల సమూహాన్ని నామరూపాలు లేకుండా వాటిని బంధించి అదిలాబాద్ జిల్లా నిర్మల్ అటవీ ప్రాంతంలో వదిలేయటానికి సర్పంచ్ కంకణ బద్ధులై పనిచేస్తున్నారు. సర్పంచ్ చేస్తున్న కృషిని చూసి గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. గ్రామ సర్పంచ్ కౌడిపల్లి గ్రామ అభివృద్ధితోపాటు, వచ్చే వేసవికాలం దృష్ట్యా తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు భాగంగా గ్రామంలో మరుగునపడిన బోరు బావులకు రీ డ్రిల్లింగ్ చేయించి, సింగిల్ ఫేస్ బోర్ మోటార్లను బిగించి తాగునీటి సమస్యను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి తన ప్రథమ లక్ష్యమని ఆయన అన్నారు తన కుటుంబ సమస్యగా భావించి గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్పంచ్ పదవికి న్యాయం చేస్తానని ఆయన అన్నారు. తాను గెలుపొందిన నాటి నుండి గ్రామంలో త్రాగునీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మండల శాఖ కార్యాలయాల సముదాయాల ప్రాంగణంలో ఎలాంటి అనుమతులు పొందకుండా గ్రామ మురుగునీటి కాళ్లపై అక్రమంగా డబ్బాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేసుకుంటూ లాభాలు గడిస్తున్న వారి పైన సైతం కొరడా జులుపించి త్వరలోనే డబ్బాలన్ తొలగించి గ్రామంలో మురుగు నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. తన సర్పంచ్ పదవి కాలంలో గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయంగా పాలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలో ముదిరాజులకు అవకాశం కల్పించాలి

*** తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కూనచ్చుల మహేందర్...**



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:రాబోయే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కూనచ్చుల మహేందర్ ముదిరాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి,తాడికల్ సింగిల్ విండో చైర్మన్ కీసర సంపత్ లు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కూనచ్చుల మహేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి,తాడికల్ సింగిల్ విండో చైర్మన్ కీసర సంపత్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ముదిరాజులను గుర్తించలేదని నాయకులు విమర్శించారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ముదిరాజ్ నేతలు మంత్రి వాకిడి శ్రీహరి,యువ నాయకుడు నీలం మధు లను కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ల సమన్వయంతో పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కరీంనగర్ జిల్లా ముదిరాజుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ వైస్ చైర్మన్ పప్పు సమ్మయ్య,టీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి ఎరవేణి రామాంజనేయులు,గట్టు శ్రీధర్, బాలంకి మల్లేష్, జిల్లా అధికార ప్రతినిధులు పిల్లి రవి, మౌటం సంపత్, ఎంఎంఆర్ నాయకులు ప్రవీణ్, రమేష్, కరుణాకర్,పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సామాజికవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాకతీయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ :కాకతీయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. నరసింహారెడ్డి పరినే మాట్లాడుతూ తెలంగాణ పండుగలు ప్రకృతితో ముడిపడి ఉన్నాయని, పర్యావరణ పరిరక్షణకు అవి ఎంతో ప్రాధాన్యతనిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు స్వప్న, మానస, భవాని, యామిని, అంజలి తదితరులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో సంబరాల్లో పాల్గొన్నారు.

విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

*** నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి**



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి:విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ స్వాతంత్ర సమరయోధుల సంక్షేమ భవన్లో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం నల్లగొండ ద్వితీయ వార్షికోత్సవ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం భవన నిర్మాణం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విశ్రాంత పోలీస్ అధికారులు కోరిన విధంగా వెల్నెస్ సెంటర్లో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ నగర మేయర్ చైతన్యశ్రీనివాసరెడ్డి.నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆలకుంట్ల ఝాన్సీ రాణి. గొల్లగూడ పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు,విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోలి లక్ష్మారెడ్డి ఉపాధ్యక్షులు నాయిని జంగయ్య. గౌరవ అధ్యక్షులు ఎండి గౌస్ మహినుద్దీన్. ప్రధాన కార్యదర్శి ఎం డి ఆసద్ అలీ. పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సట్టు సైదులు ,ప్రధాన కార్యదర్శి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ లో "రావణవధ" కార్యక్రమాన్ని నిషేదించాలి

*** హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ గాదెపాక రవీందర్**

హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి:పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ, ప్రజల మనోభావాలను దెబ్బతీసే రావణవధ కార్యక్రమాన్ని హుస్నాబాద్ పట్టణంలో నిషేధించాలని కౌన్సిలర్ గాదెపాక రవీందర్ హితవు పలికారు.హుస్నాబాద్ జనజాగృతి కార్యాలయంలో గురువారం నాడు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకుంఠిత దీక్షతో బ్రహ్మ మనసును గెలిచిన రావణశూరుడు రావణబ్రహ్మగా ఖ్యాతి గడించాడని అన్నారు. అలాంటి గణరాజ్య చక్రవర్తిని అవమానిస్తూ దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమం హేయమైన చర్య అని అభిప్రాయపడ్డారు. ఆ కార్యక్రమం కోసం పెద్ద ఎత్తునటపాకాయలు,బాణాసంచా కాల్చడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని విచారం వ్యక్తం చేశారు. అందుకే పర్యావరణ పరిరక్షణ కోసమైనా ఇలాంటి చర్యలు చేపట్టడం నిషేధించాలని రవీందర్ కోరారు.

డిగ టీవీపారడి ఛానల్ పై ఎస్పీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



భువనగిరి,ప్రజాస్ఫూర్తి:భువనగిరి పార్లమెంట్ సభ్యులుచామల కిరణ్ కుమార్ రెడ్డి ఎఐ ద్వారా గొంతు మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబం పై తప్పుగా మాట్లాడినట్లు సృష్టించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నడిగ్ టీవీ పారడి అనే చానెల్ పై స్థానిక ఎస్పీ కి గురువారంకాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ ఛైర్పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ ప్రధానకార్యదర్శి పొత్నాక్ ప్రమోద్ కుమార్, పీసీసీ డెలిగేట్ మెంబెర్ తంగేళ్లపల్లి రవికుమార్, మున్సిపల్ కౌన్సిల్లర్లు కుక్కుదువ్వు సోమయ్య, బెండెలాల్ రాజ్, షఫీక్ అహ్మద్, కో ఆప్షన్ మెంబెర్ పల్లెర్ల యాదగిరి, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాల్రాజ్, సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్,కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అతహర్, రాము, మచ్చ రాజు యాదవ్, శరత్, నేహాల్ తదితరులు పాల్గొన్నారు

ఆర్టీసీ ఎన్నికలలో కూటమికి పట్టం కట్టండి

*** ఏజె రమేష్. చింతలపూడి శ్రావణి.**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎన్ డబ్ల్యు ఎఫ్, టి యం యు, టి డబ్ల్యూ యు, ఐ ఎన్ టి యు సి కూటమినీ గెలిపించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, సిపిఎం కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, సీపీఎం సీఐటీయూ నాయకులు కొత్తగూడెం బస్ డిపో నందు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్య కూటమికే ఓట్లు వేస్తే ఆర్టీసీ సంస్థ కోసం కట్టుబడి పని చేస్తారని ,ఆర్టీసీ సంస్థ ప్రైవేటుపరం చేయాలని ప్రయత్నం చేస్తున్న పాలకవర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న సంఘాలను గెలిపించాలని వారు కోరారు. రాష్ట్రంలో బాణం గుర్తుకు , రీజియన్ లో నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లిక్కి బాలరాజు, భూక్య రమేష్, రమేష్, సాయి, బత్తుల నాగేశ్వరరావు, ఇస్సాపల్లి శామ్యూల్, అనిల్, రమేష్ ప్రమోద్ రామకృష్ణ షరీఫ్ , శివ , నసూర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కుసుమ్ పథకం కింద కలమడుగు సబ్‌స్టేషన్‌కు 2 మెగావాట్ల సౌర విద్యుత్ అనుసంధానం



ప్రజాస్ఫూర్తి , జన్నారం:మంచిర్యాల డివిజన్ పరిధిలోని జన్నారం మండలం కలమడుగు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు కుసుమ్ పథకం కింద ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను గురువారం రోజున సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజన్న 11 కేవీ స్థాయిలో విజయవంతంగా సింక్రనైజ్ చేసి గ్రిడ్‌కు అనుసంధానం చేశారు . ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సౌర విద్యుత్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను 11 కేవీ స్థాయిలో కలమడుగు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు అనుసంధానం చేసి వినియోగంలోకి తీసుకొచ్చామని, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ అవసరాలను తీర్చడంలో ఇటువంటి సౌర విద్యుత్ ప్రాజెక్టులు కీలకంగా నిలుస్తాయని అధికారులు తెలిపారు. కుసుమ్ పథకం ద్వారా రైతులు, ప్రైవేట్ దెవలపర్లు సౌర విద్యుత్ ఉత్పత్తి వైపు ప్రోత్సహించబడుతున్నారని, సౌర విద్యుత్ ఉత్పత్తి పెంపుతో పగటి వేళల్లో విద్యుత్ అవసరాలను తీర్చడంలో మరింత తోడ్పాటు లభిస్తుందని వారు పేర్కొన్నారు.ఈ సింక్రనైజేషన్ కార్యక్రమంలో డీఈ/ఆపరేషన్స్/మంచిర్యాల, డీఈ/ఎంఆర్‌టీ/మంచిర్యాల, ఏడీఈ/కమర్షియల్, ఏడీఈ/హెచ్‌టీ, ఏడీఈ/ఎల్ఎక్స్‌పీటీ, సంబంధిత ఏఈలు, ఆపరేషన్, ఎంఆర్‌టీ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఫాక్స్ కాన్ కంపెనీలో ఉద్యోగాలు పొందిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) విద్యార్థులు

ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల(అటానమస్) లోని టాస్క్ ఆధ్వర్యంలో గత నెల 22వ తారీఖున నిర్వహించిన జాబ్ డ్రైవ్ లో తృతీయ సంవత్సరం బిఏ, బీకాం మరియు బీఎస్సీ గ్రూపుల నుండీ 26 మంది విద్యార్థులు హైదరాబాదులోని ప్రముఖ కంపెనీ ఫాక్స్ కాన్ లో 2.16 ప్యాకేజీ తో ప్లేస్మెంట్స్ లభించాయని మరియూ 43 మంది విద్యార్థినిలు ఖమ్మంలోని ముత్తూట్ ఫైనాన్స్ మరియు దీపీన్ ఏ ఐ సంస్థలలో 1.5 L ప్యాకేజీ తో ప్లేస్మెంట్స్ పొందారని ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి గారు ప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రోగ్రాం నిర్వహణలో కృషి చేసిన టాస్క్ కోఆర్డినేటర్ వేముల రామారావు మరియు మెంటార్ చెరుకూరి కవిత మరియు కళాశాల బోధన బోధనేతర సిబ్బంది అనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులని అభినందించారు.

యువతకు వాలీబాల్ సామగ్రి పంపిణీ

భూపాలపల్లి,(ప్రజాస్ఫూర్తి):భూపాలపల్లి మండలం దూదేకులపల్లి గ్రామ యువతకు టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ వాలీబాల్ నెట్, క్రీడా సామగ్రిని అందజేశారు. యువత వాలీబాల్‌లో ప్రతిభ చూపుతున్నా సామగ్రి లేక టోర్నమెంట్లలో పాల్గొనలేకపోతున్న విషయాన్ని నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సామగ్రి అందించారు. క్రీడలు యువతలో దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని రవి పటేల్ అన్నారు. అనంతరం తీన్మార్ మల్లన్న రాజకీయ పోరాటానికి మద్దతుగా పలువురు యువకులు టీఆర్పీలో చేరగా.. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. సామాజిక మార్పు కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు జినుకల శ్రీను, ముదిరాజ్ మోటపోతుల సమ్మయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*** జిల్లా కలెక్టర్ కె.హరిత**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె.హరిత పిలుపునిచ్చారు. క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో గురువారం వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'క్షయ నిర్మూలనకు యువత సన్నద్ధం- టీబీ ముక్త్ పంచాయతీలు' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. క్షయ అంటువ్యాధి అని, ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అవకాశముందని తెలిపారు. వ్యాధి లక్షణాలను తొలిదశలోనే గుర్తించి, బాధితులకు ఆరు నెలలపాటు వైద్య చికిత్సతోపాటు పోషకాహారం అందిస్తే క్షయను పూర్తిగా నిర్మూలించవచ్చన్నారు. యువత, వైద్యులు, సర్పంచ్‌లు, పంచాయతీ పాలకవర్గాలు తమ పరిధిలోని గ్రామాల్లో క్షయపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తుల సమాచారాన్ని వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేసి, సకాలంలో చికిత్స అందేలా చూడాలని కోరారు. క్షయ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.

*** ఆరు గ్రామ పంచాయతీలకు సన్మానం**

క్షయ రహిత గ్రామ పంచాయతీలుగా ఎంపికైన ఆసిఫాబాద్ మండలం గోవింద్‌పూర్, బెజ్జూర్ మండలం పోతేపల్లి, జైనూర్ మండలం పవార్‌గూడ, కెరమెరి మండలం సాంగ్వి, సిర్పూర్(టి) మండలం ఇటిక్యాలపహాడ్, వాంకిడి మండలం దాబా గ్రామాల సర్పంచ్‌లు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి నాగేంద్ర, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ వెంకట్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సర్పంచ్‌లు, వైద్యులు, ఎన్‌సీసీ విద్యార్థులు, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజా స్ఫూర్తి ,భైంసా: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచి, విద్యా ప్రమాణాలను మరింత పెంచేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో ప్రగతి సాధించేలా బోధన కొనసాగించాలని, విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని అన్నారు.క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల ఏయే అంశాల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి,ఆయా అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై ఆసక్తి పెరిగేలా వినూత్న బోధనా పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ తెలిపారు. బోర్డు పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికతో సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.పరీక్షలపై విద్యార్థుల్లో భయం, ఆందోళన లేకుండా ఉపాధ్యాయులు వారికి ధైర్యం కల్పించాలని అన్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, అవసరమైన ప్రత్యేక తరగతులు నిర్వహించి, మెరుగైన ఫలితాలు సాధించేలా నిరంతరం మార్గనిర్దేశం చేయాలని సూచించారు. సమావేశంలో పాఠశాలల్లో విద్యాబోధన, విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యం, వెనుకబడిన విద్యార్థుల కోసం చేపడుతున్న ప్రత్యేక బోధన, బోర్డు పరీక్షల సన్నద్ధత తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, మండల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె నోటీసు



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): జాతీయ ఆరోగ్యమిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 13 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని ఎన్‌హెచ్‌ఎం-జేఏసీ నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు గురువారం అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి మధుసూదన్‌కు సమ్మె నోటీసు అందజేశారు. జిల్లాలోని పల్లె దవాఖానాల వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ల్యాబ్ ఆపరేటర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు సమ్మెలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్, వేతన సమస్యల పరిష్కారం తదితర న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 వేల మంది ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ప్రజారోగ్య సేవల్లో భాగస్వాములుగా ఉన్నారని తెలుపుతూ తమ న్యాయం పరమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు లేని పక్షంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమ్మెలో పాల్గొని మా సమస్యల కోసం పోరాడుతామని తెలిపారు.ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు బడితల రమేష్, కార్యదర్శి మధుబాబు, శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, ఉపాధ్యక్షుడు రఘురాం, సలహాదారు ప్రభాకర్, సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజు, వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దొంగ హామీలతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్..

*** చిగురుమామిడిలో బీఆర్ఎస్ నాయకుల మెరుపు ధర్నా**



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో గద్దెనెక్కి,అధికారంలోకి వచ్చాక రైతులను ఘోరంగా వంచించిందని భారత రాష్ట్ర సమితి నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఓదితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వంపై నిరసనగా భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు 24గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇస్తామని మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతులు మళ్లీ లైన్లలో నిలబడే పరిస్థితి వస్తుందని నాడు కేసీఆర్ ముందే హెచ్చరించారని,నేడు అదే నిజమైందని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి,ఉపాధ్యక్షులు పెసర రాజేశం, సన్నిల్ల వెంకటేశం, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,మాజీఎంపీటీసీ కత్తుల రమేష్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్వర్ పాష,మాజీమండలాధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి,ఉపసర్పంచ్ గీట్ల తిరుపతిరెడ్డి,వార్డ్ మెంబర్స్ యాళ్ల జనార్దన్‌రెడ్డి,ముసుకుల కృష్ణారెడ్డి,మేకల బొందయ్య, మూసాపూర్ శీను,గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతి, నాగేల్లి రాజిరెడ్డి, శ్యామాకుర సంపత్ రెడ్డి,కాశబోయిన రాజు, పరిపాటి రవీందర్ రెడ్డి,మహంకాళి కొమురయ్య, ముసుకుల సుధాకర్ రెడ్డి, దోనపాటి కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి, సాగర్ రెడ్డి, సందబోయిన వెంకన్న, పెసర మొగిలి, ఆకుల శ్రీనివాస్, యూత్ నాయకులు తాటికొండ సందీప్ రెడ్డి, రమేష్, నిలిగొండదశరథం,శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మానసిక అనారోగ్యాన్ని అధిగమించాలి

10న వరల్డ్ మెంటల్ హెల్త్ డే ప్రముఖ సైకాలజిస్ట్ లక్ష్మీ తాళ్లూరి



ప్రజాస్ఫూర్తి ,ఖమ్మం జిల్లా :మానసిక ఆరోగ్యాన్ని అధిగమించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయడంకోసం కృషి చేస్తున్నట్లు ప్రముఖ సైకాలజిస్ట్,లైఫ్‌స్కిల్స్ కోచ్ లక్ష్మీ తాళ్లూరి పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ నెల 10న శనివారం సాయంత్రం ఆరు గంటలకు ఖమ్మం లోని జెడ్పీ సమావేశం మందిరంలో వరల్డ్ మెంటల్ హెల్త్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మీ తాళ్లూరి మాట్లాడుతూ వరల్డ్ మెంటల్ హెల్త్ డే కార్యక్రమంలో భాగంగా వంద పోస్టర్లతో గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నామని, దీనిని మమత ఆసుపత్రికి చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్, డాక్టర్ ఎస్.మంజుల ప్రారంభించనున్నారని తెలిపారు.ఇంకా కార్యక్రమానికి సూపరిండెంటెండ్ ఆఫ్ పోలీస్ రీజనల్ ఇంటిలిజెన్స్ ఆఫీసర్, ఖమ్మం రీజియన్ శ్రీరామోజు రమేష్, ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ సతీష్ బాబు, జైల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఏ.శ్రీధర్, ప్రముఖ సైకాలజిస్ట్, సన్‌షైన్ స్కూల్ చైర్మన్ డాక్టర్ టి.సృజన్ కుమార్, పిజి కాలేజీ ప్రిన్సిపాల్, సైకాలజీ యోగాథెరఫి డాక్టర్ టి.గోపి, సైకాలజిస్ట్ ఏ.నాగరాజు, ఎన్‌సిఎస్‌సి కోఆర్డినేటర్, ఏపిఏఐ ఖమ్మం ప్రెసిడెంట్ ఇ.వెంకటేశ్వర్లు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్యక్రమ కోఆర్డినేటర్ దాసరోజు శ్రీనివాస్, డాక్టర్ పవన్, డాక్టర్ రచన, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి పాదయాత్ర



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి).:ఓటర్ల జాబితాలో మార్పులపై పారదర్శకత పాటించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో గురువారం భూపాలపల్లిలో ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు.పట్టణంలోని హనుమాన్ ఆలయం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాదయాత్ర చేపట్టారు.అక్కడ కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాకు సంబంధించిన ఫామ్ 6, ఫామ్ 7, ఫామ్ 8లో చేసిన మార్పులను సవరించాలని నాయకులు డిమాండ్ చేశారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రమేష్, సోతుకు ప్రవీణ్, సీపీఎం నాయకులు గుర్రం దేవేందర్, సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి మల్లేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీను, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ భద్రతను నిరంతరం పర్యవేక్షించాలి

: జిల్లా కలెక్టర్ అంకిత్



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోగల ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంలు, వీవీ ప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గోడౌన్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత కీలకమైన అంశమని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం సీసీ కెమెరాల నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థ, విద్యుత్ బ్యాకప్, భద్రతా పర్యవేక్షణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మీర్జాపూర్ ఆశ్రమ పాఠశాలలో డీటీడీవో ఆకస్మిక తనిఖీ



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కే. రామేశ్వరి దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజన సౌకర్యాలు, భోజనం నాణ్యత, హాస్టల్‌లోని వసతులను ఆమె పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆమె ముచ్చటిస్తూ వారి చదువుల పురోగతి పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, రానున్న ఎస్ఎస్సీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు.“వర్క్ ఫర్ గ్రూప్” మోటివేషన్ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, పరస్పర సహకారంతో చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు..



రెమ్యూనరేషన్ సగానికి తగ్గించిన సాయిపల్లవి

నేచురల్ బ్యూటీ సాయిపల్లవి తన రెమ్యూనరేషన్‌ను సగానికి పైగా తగ్గించింది. దిగ్గజ దర్శకుడిపై గౌరవంతోనే ఈ పనిచేసినట్లు సమాచారం. తెలుగు సినిమాలకు గ్యాప్ ఇచ్చిన ఈ స్టార్ హీరోయిన్ తమిళంతో మాత్రం బిజీగా ఉంది. ప్రస్తుతం ధనుష్ ఓంతో పాటు మణిరత్నం దర్శకత్వంలో ఇంజివెల్లం అనే సినిమా చేస్తోంది. మణిరత్నం సినిమాలో సాయిపల్లవికి జోడీగా విజయ్ సేతుపతి హీరోగా నటిస్తోన్నాడు. రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ తుది దశకు చేరుకున్నట్లు సమాచారం. లిమిటెడ్ బడ్జెట్‌లో రియలిస్టిక్ లోకేషన్స్‌లో ప్రయోగాత్మకంగా మణిరత్నం ఈ సినిమాను తెరకెక్కిస్తోన్నారు.

కమల్‌కు జోడీగా..

హీరో కమల్‌హాసన్, డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఇండియన్ 3ని తిరిగి సెట్స్‌పైకి తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. మరో పది రోజుల్లో ఇండియన్ 3 షూటింగ్‌ను మొదలుపెట్టబోతున్నట్లు నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ప్రకటించింది. ఈ సినిమాలో కమల్‌కు జోడీగా రకుల్‌ప్రీత్‌సింగ్ నటించనున్నారు. ఆమెతోపాటు కాజల్ అగర్వాల్, ప్రియా భవానీ శంకర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. భారతీయుడు 3 షూటింగ్‌ను కొనసాగిస్తూనే మరోవైపు ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా జరుపుతామని మేకర్స్ పేర్కొన్నారు. త్వరలో రిలీజ్ డేట్‌ను రివీల్ చేస్తామని నిర్మాణ సంస్థ వెల్లడించింది. సంక్రాంతికి ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.





నేరుగా ఓటీటీలోకి నా వైఫ్ మిస్సింగ్

కొత్త బంగారు లోకం జోడీ వరుణ్ సందేశ్, శ్వేత బసు ప్రసాద్ కాంబినేషన్‌లో తెలుగులో ఓ వెబ్‌సిరీస్ రాబోతుంది. నా వైఫ్ మిస్సింగ్ పేరుతో తెరకెక్కిన ఈ మిస్టరీ థ్రిల్లర్ సిరీస్ అక్టోబర్ 22 నుంచి 'ఆహా' లో స్ట్రీమింగ్ కానుంది. ఈ వెబ్‌సిరీస్ ట్రైలర్‌ను డైరెక్టర్ వీవీ వినాయక్ రిలీజ్ చేశారు. కొత్త బంగారు లోకం సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ మరోసారి బాలు, స్వప్న పాత్రల్లో నే వరుణ్ సందేశ్, శ్వేతబసు ప్రసాద్ కనిపించబోతున్నారు. ఈ సిరీస్‌లో ప్రవీణ్, సత్యశ్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ వెబ్‌సిరీస్‌తో దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత శ్వేతబసు ప్రసాద్ టాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇవ్వబోతుంది.

విలక్షణ నటుడు నానా పటేకర్ అస్తమయం

బాలీవుడ్‌లో విషాదం అలుముకుంది. సీనియర్ నటుడు నానా పటేకర్ గురువారం కన్నుమూశారు. గోవాలోని డోనా పౌలాలో తన నివాసంలో అపస్మారక స్థితిలోకి చేరుకున్న నానా పటేకర్‌ను కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు తరలించారు. గుండెపోటు రావడంతో ఆయన్ని కాపాడేందుకు వైద్యులు 45 నిమిషాల పాటు సీపీఆర్ చేశారు. పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. గురువారం రాత్రి పూణెలో ప్రభుత్వ లాంఛనాలతో నానా పటేకర్ అంత్యక్రియలు జరిగాయి.

1951 జనవరి 1న బాంబేలో జన్మించిన నానా పటేకర్ అసలు పేరు విశ్వనాథ్ పటేకర్. తండ్రి వ్యాపారంలో నష్టాలను చవిచూడటంతో నానా పటేకర్ బాల్యం కష్టాలతో సాగింది. ఓ వైపు కుటుంబ బాధ్యతలు మోస్తూనే మరోవైపు జేజే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అప్లైడ్ ఆర్ట్స్ లో చదువును కొనసాగించారు. నాటక రంగంలో రాణిస్తోన్న నానా పటేకర్ 1978లో వచ్చిన గమన్ సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. తక్కువ కాలంలోనే తన విలక్షణమైన నటనా శైలి, విప్లవాత్మక డైలాగ్ డెలివరీతో బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేశారు. 1989లో వచ్చిన పరిందా చిత్రంలో పోషించిన విలన్ పాత్ర ఆయన కెరీర్‌ను మలుపుతిప్పింది ప్రహార్ (1991) సినిమాతో దర్శకుడిగా మారారు. క్రాం తివీర్ (1994) మూవీలో సామాజిక అన్యాయాలపై పోరాడే పాత్రలో ఆయన చెప్పిన డైలాగులు ఎవర్‌గ్రీన్‌గా నిలిచాయి. అంకుష్, అంగార్, తిరంగా, అగ్నిసాక్షి, అబ్ తక్ ఛప్పన్, రాజనీతి, వెల్కమ్, మరాఠీ క్లాసిక్ మూవీ నటసామ్రాట్ చిత్రాల్లో అసమాన నటనతో ప్రేక్షకులను మెప్పించారు.

జాతీయ చలనచిత్ర పురస్కారాలు..
ఉత్తమ సహాయ నటుడు- పరిందా (1989)
ఉత్తమ నటుడు- క్రాంతివీర్ (1994)
ఉత్తమ సహాయ నటుడు- అగ్నిసాక్షి (1996)

ఫిలింఫేర్ పురస్కారాలు..
ఉత్తమ సహాయ నటుడు- పరిందా (1990)
ఉత్తమ విలన్- అంగార్ (1993)
ఉత్తమ నటుడు- క్రాంతివీర్ (1995)
ఉత్తమ విలన్- అపహరణ్ (2006)

బహుముఖ ప్రజ్ఞాశాలిగా...
బాలీవుడ్‌లో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు తెచ్చుకున్నారు నానా పటేకర్. కేవలం నటనకే పరిమితం కాకుండా రైటర్‌గా, డైరెక్టర్‌గా, సింగర్‌గా ప్రతిభను చాటుకున్నారు. వెండితెరపైనే కాకుండా నిజజీవితంలో హీరోగా అభిమానుల చేత ప్రశంసలు అందుకున్నారు.

కార్గిల్ యుద్ధంలో...
కార్గిల్ యుద్ధ సమయంలో దేశానికి తనవంతు సాయం చేయాలన్న ఉద్దేశంతో పటేకర్ ఆర్మీలో చేరాలని అనుకున్నారు. కానీ సాధారణ పౌరుడైనడు అయిన నానా పటేకర్ ఆర్మీలో చేరడానికి కుదరదంటూ అప్పటి రక్షణ శాఖ మంత్రి జార్జ్ ఫెర్నాండెజ్ అడ్డుచెప్పారు. తాను కమాండో కోర్సు చేసిన సంగతి, ఆయుధాలను ఉపయోగించడంలో తనకు ఉన్న నైపుణ్యాన్ని ఫెర్నాండెజ్‌కు వివరించారు. దాంతో పటేకర్‌కు ఆర్మీలో చేరే అవకాశాన్ని మినిస్టర్ కల్పించారు. 1999లో కార్గిల్ యుద్ధ సమయంలో 60 రోజుల పాటు ఆర్మీతో కలిసి ఈ బాలీవుడ్ నటుడు పనిచేశారు . ద్రాస్, లెహ్, కుప్వారా, బారాముల్లా, సోపోరీ తదితర ప్రాంతాల్లో సైన్యంతో కలిసి శత్రువులతో పోరాడారు. సైనికుడిగా నానా పటేకర్ చేసిన సేవకు గాను హానరరీ లెఫ్టినెంట్ కల్నల్‌తో ఇండియన్ ఆర్మీ ఆయన్ని గౌరవించింది.





2013లో పద్మశ్రీ
ఐదు దశాబ్దాల సినీ కెరీర్‌లో నానా పటేకర్ పలు ఫిలింఫేర్ అవార్డులతోపాటు జాతీయ అవార్డులను అందుకున్నారు. ఫిలింఫేర్ చరిత్రలో ఉత్తమ నటుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ విలన్ విభాగాల్లో పురస్కారాలు అందుకున్న ఏకైక నటుడిగా రికార్డు సృష్టించారు. సినిమా, కళారంగాలకు ఆయన చేసిన విశేష కృషికిగాను 2013లో కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

తెలుగులో అవకాశాలు...
నానా పటేకర్‌కు తెలుగులో అవకాశాలు వచ్చాయి. వెంకటేష్ ప్రేమించుకుందాం రాతో పాటు బాలకృష్ణ భైరవద్వీపం సినిమాల్లో నానా పటేకర్ విలన్‌గా నటించాల్సింది. రెమ్యూనరేషన్‌తో పాటు ఇతర కారణాల్ల ఈ సినిమాలు చేసే అవకాశాన్ని కోల్పోయారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.